

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
గురువారం
28-11-2024
పేజీలు 10
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

పరవాడ ఫార్మాసిటీలో ప్రమాద బాధితులకు అందుతున్న



వైద్య సాయంపై 'చంద్రబాబు' ఆరా

బాధితులకు ప్రభుత్వ పరంగా అండగా ఉండాలని అధికారులకు ఆదేశం

విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్ న్యూస్ : విశాఖ జిల్లా పరవాడ ఫార్మాసిటీ రాగూర్ లేబరేటరీలో జరిగిన ప్రమాదంలో అస్వస్థతకు గురైన సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో మాట్లాడారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లీక్ అయిన ఘటనలో ఒకరు చనిపోగా, ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని... వారిని తరువాయి-2లో

థాయిలాండ్ టూ ఇండియా

- 6 విషపూరితమైన బల్లుల్ని పట్టుకున్న డీఆర్ఐ అధికారులు
- స్నేక్ కేచర్ కిరణ్ ద్వారా ఎయిర్ పోర్టు బాక్సులు తెరిపించిన సిబ్బంది కస్టమ్స్ అధికారులు
- కస్టడీలో బ్లోచ్ బ్లూ టంగడ్, వెస్ట్రన్ బ్లూ టంగడ్ అనే ఖరీదైన బల్లులు
- ఇద్దర్ని అదుపులోకి తీసుకున్న సిబ్బంది

విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్ న్యూస్ : విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో విషపూరితమైన ఆరు బల్లుల్ని డైరెక్టరేట్ ఆఫ్ ఇంటెలిజెన్స్ అధికారులు పట్టుకున్నారు. థాయ్ లాండ్ నుంచి భారత్ కు వాటిని స్మగ్లింగ్ చేస్తుండగా కస్టమ్స్ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు తమ లగేజీని అనుమానాస్పదంగా పట్టుకోవడంతో ఈ అక్రమ రవాణా బయట పడింది. సోమవారం అర్ధరాత్రి ఎయిర్ పోర్టు విమానం రాగా బ్యాగ్ని తనిఖీ చేసి స్కానింగ్ వద్ద సిబ్బందికి సరీసృపాలున్నట్టు అనుమానం వచ్చింది. దీంతో ప్రముఖ స్నేక్ కేచర్ రొక్కం కిరణ్ కుమార్ ను ఆఘమేఘాల మీద రప్పించారు. కిరణ్ అనుమానాస్పద లగేజీల్లో ఉన్న బాక్సుల్ని తెరిచారు. ఆ బాక్సుల్లో మూడు బ్లోచ్ డ్ బ్లూ టంగడ్, మరో మూడు వెస్ట్రన్ బ్లూ టంగడ్ బల్లులున్నట్టు గుర్తించారు. అవి కరిస్తే మనిషి ప్రాణాలే పోగొట్టుకుంటాడని తెలుస్తోంది. దీంతో అటవీ అధికారి వెంకటేష్, డీఆర్ డిప్యూటీ డైరెక్టర్ పూజా పండకర్ సమక్షంలో స్నేక్ కేచర్ కిరణ్ వాటిని కస్టమ్స్ విభాగానికి అందజేశారు. దీంతో ఆ బల్లులతో పాటు వాటిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దర్ని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జంతువుల అక్రమ రవాణా కింద కస్టమ్స్ అధికారులు ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు తెల్సింది. ఆరోజు రాత్రి నుంచి తెల్లారేదాకా ఆ బల్లుల కేసు పైనే అధికారులు కసరత్తు చేశారు. ఆ బల్లులు చాలా ఖరీదైనవిగా అధికారులు చెబుతున్నారు. వాటి విషం ద్వారా ఒక రకమైన రసాయనం తయారు చేసి ఔషధాలు తయారు చేస్తారని అటవీశాఖ సిబ్బంది చెబుతున్నారు. ఇవన్నీ అధికారులు ఇంకా ధృవీకరించాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈ బల్లులు ఆస్ట్రేలియా జాతికి చెందిన సరీశృపాలుగా అధికారులు చెబుతున్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 7సం.ల కఠిన కారాగారం, జరిమానా

వివరాలు లోపలి పేజీల్లో

కబ్జాదారులపై

అధికారుల చర్యలేవి?

- స్పందన లేని రెవెన్యూ అధికారులు
- కబ్జాదారులపై కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని
- అత్త సొమ్ము అల్లుడు దానం చందనంగా ప్రవర్తిస్తున్న కబ్జాదారులు అధికారులు

గాజువాక, నవంబర్ 27 , మేజర్ న్యూస్: అత్త సొమ్ము అల్లుడు దానం అనే చందనంగా ప్రవర్తిస్తున్నారు భూకబ్జాదారులు రెవిన్యూ అధికారులు.గాజువాక నియోజకవర్గంలోభూ కబ్జాదారులు రోజురోజుకి రెచ్చిపోతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడమే లేదు. రోజుకి ఏదో మూలన కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నప్పటికీ రెవిన్యూ అధికారుల్లో మాత్రం చలనం లేకపోవడం గమనార్హం .అడ్డుకోవాల్సి అధికారులకు రాజకీయ రాబంధులు తలనొప్పిగా మారారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ స్థలాలు ఎన్నో కబ్జాలకు గురయ్యాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అప్పటి ప్రతిపక్షంలో గోల చేసినా సంగతి అందరికీ తెలిసిందే. స్మశానవాటికలు, గెడ్డలు ఇలా అన్ని అన్యా క్రాంతమయ్యాయని గగ్గోలు పెట్టినా ఆక్రమణలు ఆగలేదనేది జగమెరిగిన సత్యం.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అవినీతి అక్రమాలకు తోవలేదంటూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎన్ని మార్లు చెప్పినప్పటికీ రాజకీయ నాయకులు అధికారులు తీరు మారడం లేదు. ప్రతీ ఎమ్మెల్యేకు, ప్రతీ కార్యకర్తలకు హెచ్చరికలు జారీ చేసి క్రమశిక్షణతో ఉండకపోతే పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడమని ఒక సందర్భంలో ఇద్దరు ఎమ్మెల్యేకు చెప్పిన సంగతి తెలిసిందే. అయితే వారి తరువాయి-4లో

రూ. 3,91,380 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను

లబ్ధిదారులకు అందజేసిన మంత్రి కొండపల్లి

విజయనగరం/ కలెక్టరేట్, నవంబర్ 27, మేజర్ న్యూస్: విజయనగరం జిల్లా జామి మండలం అట్టాడ గ్రామానికి చెందిన పసుపురెడ్డి గణేష్, జయ దంపతులకు అంగవైకల్యంతో నవజాత శిశువు జన్మించింది. ఆ బిడ్డ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా విశాఖపట్నంలోని కృష్ణ హాస్పిటల్ లో చేర్చి చికిత్స అందించారు. వారి కుటుంబ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిపార్సుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, ఆ బిడ్డ వైద్య ఖర్చుల కోసం రూ.ఎ 3,71,380 ఆర్థిక సాయం మంజూరు అయ్యింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి తరువాయి-2లో

సైకిల్ ఎక్కిన

వైసీపీ కార్పొరేటర్లు

ఎమ్మెల్యే వెలగపూడి సమక్షంలో పార్టీలో చేరిన గుడ్ల విజయా రెడ్డి, అప్పారి శ్రీవిద్య



విశాఖపట్నం, నవంబర్ 27 మేజర్ న్యూస్ : విశాఖ వైసీపీకి మరో షాక్ తగిలింది.ఇద్దరు మహిళా కార్పొరేటర్లు బుధవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సమక్షంలో జీవీఎంసీ 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య (భర్త గిరిధర్, న్యాయవాది), 23వ వార్డు కార్పొరేటర్ గుడ్డు విజయా రెడ్డి (భర్త గుడ్ల సత్యారెడ్డి) తెలుగు దేశం పార్టీలో చేరారు. వాస్తవానికి జీవీఎంసీ పరిధిలో మొన్నటి వరకూ వైసీపీ కార్పొరేటర్లే అధికం. కానీ ఇటీవల 8మంది టీడీపీలోనూ, మరో ఐదుగురు జనసేనలో చేరారు. తాజాగా వీరిద్దరి చేరికతో ఆ సంఖ్య 15కు చేరినట్టయింది.

చివరి ధాన్యం వరకు కొనుగోలు చేస్తాం

- దళారీల బారిన పడి రైతులు నష్టపోకూడదు
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, నవంబర్ 27 , మేజర్ న్యూస్: జిల్లాలో పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని , దళారుల బారిన పడి కష్టపడి పండించిన పంట ధర విషయంలో రైతులు నష్టపోకూడదు అన్న ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అందులో భాగంగానే ధాన్యం అమ్మకం చేసిన 48 గంటల్లోగా రైతుల అకౌంట్లో తరువాయి-2లో

బాల్య వివాహాలను నిర్మూలించాలి

- కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి
- బాల్య వివాహాల నిర్మూలనకు అందరి సహకార అవసరం
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, నవంబర్ 27, మేజర్ న్యూస్: బాల్య వివాహాలను నిర్మూలించడమే ప్రధాన లక్ష్యమని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి తెలిపారు. బుధవారం ఢిల్లీ నుండి ఆమె వర్చువల్ విధానంలో నిర్వహించిన "బాల్ వివాహ్ ముక్త్ భారత్" కార్యక్రమానికి శ్రీకాకుళం ఎన్ఐసి నుండి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ నకర్ పుండ్కర్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అన్నపూర్ణా దేవి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాల్య వివాహ ముక్త్ భారత్ తరువాయి-4లో

సమష్టి కృషితో ఇళ్ల నిర్మాణాల్లో

ఉత్తమ ఫలితాలు సాధించాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, నవంబరు 27, మేజర్ న్యూస్: గుత్తేదార్లు, అధికారులు సమష్టి కృషి చేసి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని, రోజుకు 100 నుంచి 150 నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. లేఅవుట్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో గుత్తేదార్లతో శతశాతం పని చేయించాలని, నిర్దేశిత లక్ష్యాలకు మేరకు స్టేజ్ కన్వెర్షన్ జరగాలని, నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను తరువాయి-2లో

రూ. 336 కోట్లతో

మరమ్మతు పనులకు ప్రతిపాదనలు

- పాత గేట్లు స్థానంలో కొత్త గేట్లు ఏర్పాటు
- వరద నీటిని విడుదల చేసే సామర్థ్యాన్ని పెంచే చర్యలు
- రైవాడ జలాశయాన్ని సందర్శించిన సిడబ్ల్యుసి బృందం
- బృంద సభ్యులతో సమీక్ష జరిపిన ఎమ్మెల్యే బండారు

దేవరాపల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ : బలహీనపడుతున్న రైవాడ జలాశయాన్ని పటిష్టపరిచేందుకు డ్రిప్ స్కీమ్ ద్వారా 336 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తరువాయి-2లో

లింగవివక్ష చూపకుండా

పిల్లలను పెంచాలి

- స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి - జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, నవంబరు 27, మేజర్ న్యూస్: పిల్లలను లింగవివక్ష చూపకుండా పెంచాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్ ఆర్ శంకరన్ మీటింగు హాలు నందు నిర్వహించిన కిశోరి వికాసం కార్యక్రమంపై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం నకు జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మహిళాశిశుసంక్షేమ శాఖ, విద్యాశాఖ, సెర్ప్, మెప్మా, ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్,ఇంటర్మీడియెట్ శాఖల సిబ్బందికి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో కిశోరి వికాసం కార్యక్రమ ఉద్దేశాన్ని, బాలబాలికలు హక్కులను గూర్చి తెలుసుకొని గ్రామస్థాయికి తీసుకువెళ్లాలని తెలిపారు. భారతదేశంలో 11నుండి 18 సంవత్సరాల వయస్సు మధ్య వయస్సుగల బాలబాలికల జనాభా ఇరవై శాతం ఉందని, వారే భవిష్యత్తును నిర్దేశిస్తారన్నారు. ప్రతి తరువాయి-2లో

మధుర స్మృతులను మిగిల్చేలా

మెగా సమావేశాలు

- పీటీఎంలపై రేపటి నుంచి కార్యాచరణ రూపొందించాలి
- ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం

విజయనగరం కలెక్టరేట్, నవంబరు 27, మేజర్ న్యూస్ : మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని, మధుర స్మృతులను మిగిల్చేలా ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. ఎంఈఓలు, హెడ్‌మాష్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిసెంబరు 7న నిర్వహించే ఈ మెగా సమావేశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలను, కార్యక్రమం షెడ్యూల్‌ను కలెక్టర్ వివరించారు.

ఒక చక్కని జ్ఞాపకంలా మిగిలిపోయే విధంగా ఈ సమావేశాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు, ప్రజా ప్రతినిధులు, స్ఫూర్తిదాయక వ్యక్తులను, పాఠశాల పూర్వ విద్యార్థులను, పాఠశాల యాజమాన్య కమిటీని, దాతలను దీనిలో భాగస్వాములను చేయాలని చెప్పారు. దీనికోసం రేపటినుంచే పాఠశాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి, శుక్రవారం నాటికి ఎంఈఓలకు, శనివారం నాటికి జిల్లా విద్యాశాఖాధికారికి అందజేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కెజిబివిల్లో కూడా ఈ సమావేశాలను నిర్వహించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టును వివరించడంతోపాటు, పాఠశాల అభివృద్ధికి సలహాలు, సూచనలను తీసుకోవాలని చెప్పారు. సమావేశం ఉదయం 9 గంటలకు మొదలై, మధ్యాహ్నం 1 గంటకు చక్కని శుభదిన భోజనంతో ముగుస్తుందని, నిమిషాలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాల షెడ్యూల్‌ను వివరించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతతో తయారు చేసిన ఆహ్వాన పత్రాల ద్వారా వారే తమ తల్లితండ్రులను ఈ సమావేశానికి ఆహ్వానించాలని చెప్పారు. ఒక పాఠశాలకు ఒక ప్రజాప్రతినిధిని మాత్రమే ఆహ్వానించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా స్ఫూర్తిదాయకంగా అతిథి ప్రసంగం ఉండేలా చూడాలన్నారు. అలాగే తరువాయి-2లో

లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను మర్యాదపూర్వకంగా కలిసిన

రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, నవంబర్ 27, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఉపస్పీకర్ రఘురామ కృష్ణ రాజు నేడు ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యన్న పాత్రుడు తరువాయి-4లో

నెల రోజులు..33కేసులు

- రూ.1,26,325 జరిమానా
- మరో ఐదు దుకాణాలపై కార్మిక చట్టాల నిబంధన ఉల్లంఘన కేసులు
- విశాఖ జిల్లాలో బాల కార్మికుల నియంత్రణకు డ్రైవ్
- బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుతాం: డీసీఎల్ సునీత

(మేజర్ న్యూస్ -విశాఖపట్నం)

విశాఖ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కార్మిక శాఖ అధికారులు చేపడుతున్న స్పెషల్ డ్రైవ్ సత్ఫలితాలనిస్తోంది. జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధర ప్రసాద్ ఆదేశాలతో చైల్డ్ లేబర్ టాస్క్‌ఫోర్స్ కమిటీ, కార్మిక శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తిరుగుతూ ఫలితాలు సాధిస్తున్నారు. పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ పేరిట శిబిరాలు నిర్వహిస్తున్నారు. గత అక్టోబర్ 21నుంచి నవంబర్ 20వ తేదీ వరకు నిర్వహించిన డ్రైవ్ (నెల రోజులు)ను డిప్యూటీ లేబర్ కమిషనర్ సునీత వివిధ విభాగాల సాయంతో సమర్థంగా నిర్వహించగలిగారు. కార్మిక శాఖతో పాటు విద్యా, శిశు సంక్షేమం, ఐసీడీఎస్‌తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు కూడా సహకరించాయి. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సర్కిల్1) ఆధ్వర్యంలో సర్కిల్ 2, 6, 7, 9తో పాటు భీమిలి ప్రాంతంలోనూ డ్రైవ్ చేపట్టారు. అదే విధంగా సర్కిల్ఏసీఎల్ ఆధ్వర్యంలో 3, 4, 5, 8, 10వ సర్కిళ్లలో డ్రైవ్ చేపట్టారు. తరువాయి-2లో

సమష్టి కృషితో ఇళ్ల నిర్మాణాల్లో
ఉత్తమ ఫలితాలు సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకొని ముందుకెళ్లాలని, మరింత పురోగతి సాధించాలని పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా కొంతమంది ఏఈలు, ప్రత్యేక అధికారులు ఆయా లేవుట్ల స్థాయిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పూర్తి స్థాయి పరిశీలన చేసి నివేదించాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ పీడీని ఆదేశించారు. పూర్తి స్థాయిలో సహకారం అందించని గుత్తేదార్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, అప్పటికీ సహకరించకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు ఉపక్రమించాలని కలెక్టర్ అన్నారు. లక్ష్యాలు చేరుకోవటంలో అధికారులు, సిబ్బంది విఫలమైతే ప్రథమంగా ఏఈలకు మెమోలు జారీ చేస్తానని, మూడు తప్పులు చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఆళ్ల శ్రీనివాసు, ఈఈ, డీఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

లింగవివక్ష చూపకుండా
పిల్లలను పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

బాలబాలికలకు వివక్ష చూపించకుడా చదువు చెప్పించాలని తెలిపారు. బాల్యవివాహాలు జరుపకూడదని, బాల్యవివాహాలు జరిపేవారిని పెళ్లిసమయం వరకు వేచిచూడకుండా, ముందుగానే గుర్తించి నివారించుటకు చర్యలు తీసుకోవాలని, బాల్యవివాహాలు ప్రోత్సహించేవారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. బాలికలకు చదువుతోపాటు, వారు ఆర్థికంగా స్థిరపడిన తరువాత మాత్రమే వివాహం జరిపించాలన్నారు. బాలికలకు పౌష్టికాహారం అందించాలని, వారికి వ్యాయామం, ఆటలు మరియు శారీరక ఫిట్నెస్ పై మరియు యుక్త వయసులో ఎదురయ్యే శారీరక మార్పుల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. బాలిబాలికలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌమార దశలో ప్రవేశించే బాలబాలికలకు ఆవయస్సులో శరీరంలో జరిగేమార్పులపై అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలు వారి సందేహాలను, సమస్యలను తల్లిదండ్రులతో చెప్పుకొనే స్వేచ్ఛను యివ్వాలని తెలిపారు. తప్పుచేసినపుడు శిక్షించకుండా వారితో మాట్లాడి, వారిలో మార్పుతీసుకురావడానికి ప్రయత్నించాలని తెలిపారు. నైతిక విలువలు నేర్పాలన్నారు. పిల్లలకు ఓటములను తట్టుకొనేలా మానసిక స్థైర్యం కలిగిఉండేలా పెంచాలన్నారు. పనిప్రదేశాలలో స్త్రీలపై వేదింపులు చేసినా, బాడీ షేమింగు చేసినా కఠినచర్యలు తీస్కోవడం జరుగుతుందన్నారు. పిల్లలపై వేదింపులు నివారించాలని, ఎక్కడైనా వేదింపులు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అధికారులు ప్రజలకు కిశోరి వికాసంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, బాలబాలికలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అదనపు ఎస్.పి. ఎల్. మెహనరావు మాట్లాడుతూ ప్రస్తుతం బాలబాలికలు చదువుల లక్ష్యంతో మానశిక వత్తిడిలో ఉంటున్నారని, కుటుంబ సభ్యులు వారికి సమయం కేటాయించాలని తెలిపారు. వారితో ఎక్కువగా మాట్లాడాలని వారి సమస్యలను బయటివారితో పంచుకొనే అవకాశం కల్పించకుండా కుటుంబసభ్యులు చర్చించి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. స్కూళ్లలో మౌళిక సదుపాయాలులేక, ఇతర సమస్యలతో ఆడపిల్లలు బడిమానివేస్తున్నారని, దానివలన బాల్యవివాహాలు జరిగే అవకాశం ఉంటున్నదని తెలిపారు. కావున పాఠశాలలలో మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినుల సమస్యలను తెలుసుకొని వారికి ధైర్యాన్ని అందించాలని, చదువులు కొనసాగేవిధంగా ప్రోత్సహించాలని తెలిపారు. సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, వారికి బాలబాలికలు హక్కులపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఎల్. డి. ఓ. ఎస్. మంజుల రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు కె. అనంతలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎమ్. రమేష్, డా. క్రాంతి, అడ్వకేట్ కుసుమ, దిశ ఎస్ఐ రాములమ్మ, యోగ రిసోర్స్ పర్సన్, డా. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రూ. 336 కోట్లతో
మరమత్తు పనులకు ప్రతిపాదనలు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రైవాడ జలాశయాన్ని సందర్శించడానికి వచ్చిన సిడబ్ల్యుసి బృంద సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో బుధవారం ఆయన రైవాడ అతిథి గృహంలో సమీక్ష జరిపారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోలవరం నీరు రాగానే విశాఖపట్నంకు రైవాడ నీరు నిలుపుదల చేస్తామని తెలిపారు. రైవాడ నీటిని పుష్కలంగా సాగునీటికి అందిస్తామన్నారు. అనంతరం ఈ బృందం రైవాడ రెగ్యులేటింగ్ గేట్లు, కుడి, ఎడమ కాలువల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలాశయాన్ని అన్ని విధాల మెరుగుపరిచేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు నుంచి రూ.336 కోట్ల రూపాయలతో డ్రిప్ స్కీమ్ ద్వారా పనులు జరిపేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసిన నేపథ్యంలో సిడబ్ల్యుసి సభ్యులు మెకానికల్ ఇంజనీరింగ్ కన్సల్టన్స్ అఖిలేష్, హనీ, జలాశయాన్ని సందర్శించి, ప్రస్తుతం 10 రెగ్యులేటర్ గేట్లు ఉండగా వాటిని 11 గేట్లుగా మార్చనున్నారు. ప్రస్తుతం జలాశయ గేట్లు సామర్థ్యం 67 వేల క్యూసెక్కులు కాగా, భవిష్యత్తులో 1 లక్ష 67 వేల క్యూసెక్కుల వరద నీరు బయటకు విడుదల విధంగా పనులు చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెకానికల్ ఎక్స్పర్ట్ అఖిలేశ్ (హర్యానా), సివిల్ ఎక్స్పర్ట్ హనీ (ఈజీప్ట్), ఈఈ ఏ. త్రినాథరావు, ఎస్ఈ ఎస్. సుగుణాకరరావు, డి.ఈ ఆర్ సత్యం నాయుడు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిటిమరెడ్డి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మెగా సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

అదే పాఠశాలలో చదివి ఉన్నత స్థానానికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ఈ సమావేశాలకు పిలిచి, వారి విజయగాథలను వివరించి విద్యార్థులను చైతన్యపరచాలని సూచించారు. ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు ఒక్కో పాఠశాలకు అతిథులుగా హాజరు అవుతారని తెలిపారు. ఈ సమావేశాలను సమన్వయంతో, సజావుగా పూర్తి చేసేందుకు, ఎవరి విదులను వారు నిర్వహించేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఆహ్వాన కమిటీ, బడ్జెట్ మరియు పర్చేజ్ కమిటీ, స్కూల్ బ్యూటిఫికేషన్ కమిటీ, ఎన్విరాన్మెంట్ సేఫ్టీ కమిటీ, సీటింగ్ ఎరేంజ్మెంట్స్ కమిటీ, కల్చరల్ కమిటీ, ఫుడ్ వాటర్ కమిటీ తదితర 12 రకాల కమిటీలను ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు, తల్లితండ్రులతో వేయాలని చెప్పారు. కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, తల్లితండ్రులకు రంగోలి, టగ్ ఆఫ్ వార్ తదితర పోటీలను నిర్వహించాలని అన్నారు. కార్యక్రమం అనంతరం ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, డాక్యుమెంటేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

నెల రోజులు..33కేసులు!

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 33కేసులు.. వ్యాపార సంస్థలు, దుకాణాలతో పాటు వివిధ ప్రాంతాల్లో చేపట్టిన డ్రైవ్ ద్వారా 33కేసుల్ని గుర్తించారు. న్యాయపరమైన చిక్కుల్లేకుండా కేసుల్ని ఛేదించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కనీస వేతనాల చట్టం ప్రకారం 33కేసుల్ని నమోదు చేశారు. కార్మికులకు న్యాయ బద్ధంగా జీతాలివ్వలేని సంస్థలెన్నో అంటూ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సుమారు రూ.1,26,325 మొత్తాన్ని జరిమానాగా విధించారు. అంతేకాకుండా నిబంధనలు ఉల్లంఘించిన ఐదు దుకాణాల్ని గుర్తించి, కేసులు నమోదు చేశారు. డిమాండ్ నోటీసులందజేసి, ఒక్కో దుకాణ యజమాని నుంచి రూ.20వేల చొప్పున జరిమానా వసూలు చేశారు. న్యాయపరమైన చిక్కులు తొలగించుకునేందుకు ఈ ఐదు కేసుల వివరాల్ని చైల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారం అదనపు చీఫ్ మెట్రోపాలిటిన్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట వెల్లడిరచారు.

వైద్య సాయంపై 'చంద్రబాబు' ఆరాలి

(మొదటి పేజీ తరువాయి)

క్రిటికల్ కేర్ సెంటర్లో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అస్వస్థతకు గురైన వారిలో మరో ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారికి సాయం అందించాలని చంద్రబాబు అధికారులుకు నిర్దేశించారు. బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి సూచించారు.

రూ. 3,91,380 విలువైన సీఎంఆర్ఎఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మంత్రి కొండపల్లి

కార్యాలయం నుంచి వచ్చిన చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లబ్ధిదారులకు బుధవారం అందజేశారు .

గంట్యాడ మండలం మదుపాడకు చెందిన ఆదిరెడ్డి దిలీప్ కిడ్నీలో రాళ్ల వ్యాధితో బాధపడుతూ విశాఖపట్నంలోని కృష్ణ హాస్పిటల్ లో చికిత్స పొందారు. తన ఆర్థిక పరిస్థితుల రీత్యా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిఫార్సుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూఎఎ 20000 రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారు. అందుకు సంబంధించిన చెక్కులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారుకు చెక్కును అందించడం జరిగింది.

చివరి ధాన్యం వస్తా వరకు కొనుగోలు చేస్తాం

డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రైతులకు హామీ ఇచ్చారు. రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి సరైన గిట్టుబాటు ధర అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని పేర్కొన్నారు. బుధవారం ఉదయం సీతానగరం మండలం అంటిపేట గ్రామాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభికతో కలిసి కలెక్టర్ పర్యటించారు. అక్కడ రైతులతో ధాన్యం కొనుగోళ్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద నున్న ప్రతి గింజను కొంటామని, దళారుల మాటలు విని మోసపోవద్దని అన్నారు. రైతుకు అవసరమైన గన్నీ బ్యాగులు, రవాణా, హమాలీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. రైతులు ధాన్యం విక్రయించినట్లు రసీదు అందజేస్తామని, రసీదు ఇచ్చిన 48గం. ల్లోగా రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని కలెక్టర్ రైతులకు వివరించారు. కావున రైతులు ఆందోళన చెందనవసరం లేదని స్పష్టం చేశారు. రైతులు ఇచ్చిన కొలత మేరకే మిల్లర్లు తీసుకోవాలని, అధికంగా వసూలుచేస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అల్పపీడన ద్రోనితో జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉండవచ్చని, కావున పండించిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకొని, సురక్షిత ప్రాంతాల్లో ఉంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి. శ్రీనివాసరావు, సీతానగరం మండల అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

సీతానగరం, నవంబర్ 27 మేజర్ న్యూస్ : జిల్లాలో పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రైతులకు హామీ ఇచ్చారు. రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి సరైన గిట్టుబాటు ధర అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని పేర్కొన్నారు. బుధవారం ఉదయం సీతానగరం మండలం అంటిపేట గ్రామాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభికతో కలిసి కలెక్టర్ పర్యటించారు. అక్కడ రైతులతో ధాన్యం కొనుగోళ్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద నున్న ప్రతి గింజను కొంటామని, దళారుల మాటలు విని మోసపోవద్దని అన్నారు. రైతుకు అవసరమైన గన్నీ బ్యాగులు, రవాణా, హమాలీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. రైతులు ధాన్యం విక్రయించినట్లు రసీదు అందజేస్తామని, రసీదు ఇచ్చిన 48గం. ల్లోగా రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని కలెక్టర్ రైతులకు వివరించారు. కావున రైతులు ఆందోళన చెందనవసరం లేదని స్పష్టం చేశారు. రైతులు ఇచ్చిన కొలత మేరకే మిల్లర్లు తీసుకోవాలని, అధికంగా వసూలుచేస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అల్పపీడన ద్రోనితో జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉండవచ్చని, కావున పండించిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకొని, సురక్షిత ప్రాంతాల్లో ఉంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి. శ్రీనివాసరావు, సీతానగరం మండల అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్

సీతానగరం నవంబర్ 27 మేజర్ న్యూస్.. మండలం లో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ . జాయింట్ కలెక్టర్ శోభిక మండలం లో అంటిపేట ధాన్యం కొనుగోలు కేంద్రం ని పరిశీలించారు . అక్కడ రైతులు తో ధాన్యం కొనుగోలు విషయం ఎలాంటి ఇబ్బందులు పడవులసిన అవసరం లేదని రైతులకు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగులు విషయం లో ఒక కంట్రోల్ రూం పెట్టడం జరిగిందని వెంటేనే సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది అని తెలియచేసారు. తదుపరి జాయింట్ కలెక్టర్ మూడు పీపీసీ కేంద్రంలను తనికీ చేసి గ్రామ వ్యవసాయ సహాయకులు లకు ప్రొక్యూర్మెంట్. ట్రక్ షీట్ . ఎఫ్ టి ఓ ఒకేసారి చేయాలని ట్రక్కు బయలుదేరిన వెంటేనే మూడు గంటలు లోపు పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి గ్రామ వ్యవసాయ సహాయకులు తో రోజు పూర్తి చేసేలా చూడాలని సూచించారు మిల్లు బ్యాంకు గ్యారెంటీ . గోనె సంచులు అన్ని పీపీసీ కేంద్రం లో ఉండేలా తాసీల్దార్ ఎప్పటికప్పుడు పర్యవేకేశించాలని తెలియచేసారు ఈ కార్యక్రమంలో అందరూ విఏఏ లు కస్టోడియన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

విద్యార్థినులకు స్వెట్టర్లు పంపిణీ

జామి,నవంబర్ 27,మేజర్ న్యూస్: మండలంలో కుమరాం కేజీబీవి పాఠశాలలో న్యూజిలాండ్కు చెందిన ఎన్ఆర్ఐ యుగంధర్ ఆర్థిక సహాయంతో బుధవారం పాఠశాలకు చెందిన విద్యార్థినులకు డిఈఓ మాణిక్యాలనాయుడు చేతులు మీదుగా స్వెట్టర్లు పంపిణీ చేసారు. స్థానిక కేజీబీవిలో పనిచేస్తున్న అధ్యాపకురాలు సుస్మితకు బందువులు, సర్వశిక్ష అభియాన్ ఎపిఓ గోపిచంద్కు స్నేహితుడు అయిన ఎన్ఆర్ఎస్ఐ యుగంధర్ కావడంతో వారి ప్రోత్సహంతో ఈ స్వెట్టర్లు అందించారు.ఎన్ఆర్ఎస్ఐ తరుపున వారి సోదరులుజి రమేష్, పూర్ణలు ద్వార స్వెట్టర్లు అందించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి. జ్యోతి తెలిపారు.ఈకార్యక్రమంలో ఎస్ఎస్ఎ ఫైనాన్స్ అధికారి క్రిష్ణవేణి, స్థానిక ఎంఈఓ గంగరాజు, డైట్ లెక్చరర్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి అరెస్ట్, విడుదల
అటవీ శాఖ రేంజర్ రామ్ నారాయణ

పార్వతీపురం రూరల్ నవంబర్ 27 (మేజర్ న్యూస్): అడవి జీవులను చంపి ,వాటిని వారి సెల్ఫోన్లో చిత్రీకరించి యూట్యూబ్లో పోస్ట్ చేసినందుకు గాను ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పార్వతీపురం రేంజర్ రామ్ నారాయణ తెలిపారు. ఇందుకు సంబంధించి బుధవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. పార్వతీపురం మండలం కృష్ణ పల్లి పంచాయతీ బండి దొర వలస గ్రామానికి చెందిన ఎస్ నాగేశ్వరరావు, వై నాని బాబులు ఉడుములను వేటాడి వాటిని చంపి కాల్చి గిరిజన పద్ధతిలో వంటలు చేసి ఆరగించి ఇదంతా వారి వారి సెల్ఫోన్లో చిత్రీకరించి యూట్యూబ్లో ఉంచారు. ఈ ఉదంతాన్ని స్ట్రే వన్యప్రాణి ఫౌండేషన్ సభ్యులు చూసి శాఖ పరంగా తమ దృష్టికి తీసుకొచ్చి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఈనెల 22వ తేదీన ఫిర్యాదు రాగా 25వ తేదీన కేసును శాఖా పరంగా దర్యాప్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశామని వీరిని కోర్టులో హాజరు పరిచయమన్నారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు స్టేషన్ బెయిలు ఇచ్చామని, వ్యక్తిగత పూచీకత్తుపై వదిలేమని, కేసు రుజువు అయితే వీరికి వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం శిక్ష పడుతుందని అలాగే సెక్షన్ 9,39 ,49 (%దీ%) ప్రకారం మూడేళ్ల నుంచి ఆరేళ్లు కఠిన కారాగార శిక్ష ఉంటుందని రేంజర్ తెలిపారు. అడవి జీవులతో పాటు మూగజీవాలు కూడా ఎవరైనా బంధించి చిత్రహిస్తుల గురిచేసిన వాటిపై దాడులకు పాల్పడిన శాఖా పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కేసును ఛేదించడంలో ఎంతో శ్రమించిన ఫారెస్టర్ మనోజ్ తో పాటు గార్డులను ఆయన అభినందించారు.

అంగన్వాడీ కేంద్రాలను సుందరంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

పార్వతిపురం రూరల్ నవంబర్ 27 (మేజర్ న్యూస్): జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలను అందంగా , సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సీడీపీఓలను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన కోసం గ్రామీణ నీటి సరఫరా విభాగం శాఖకు నిధులు మంజూరుచేశామని, కావున త్వరగా పనులు చేయించుకోవాలని ఆదేశించారు.అంగన్వాడీల్లో మౌలిక వసతుల కల్పన, బాల్య వివాహాల నిర్మూలన, పోషణ్ వాటిక నిర్వహణ, ప్రగతిపై క్యాంపు కార్యాలయం లో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు రంగులు వేయించి అందంగా తీర్చిదిద్దాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చామని,ప్రతి అంగన్వాడీ కేంద్రానికి నేమ్ బోర్డు, క చిత్రాలు,లైటింగ్,ఫ్యాన్, వైట్ బోర్డు, ఆట పరికరాలు, పాఠ్యపుస్తకాలు, కుర్చీలు, నీటి సరఫరా, మరుగుదొడ్డి వంటి మౌలిక వసతులు తప్పని సరిగా ఉండాలన్నారు. కేంద్రాల్లో పోషణ్ వాటిక అమలుకావాలని, ఇందుకు అవసరమైన విత్తనాలను సరఫరా చేస్తామని తెలిపారు. వాటిని పిల్లలు ఆహారంలో తీసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, విద్యను అందించాలని, భోజనం ముందు, తదుపరి చేతులు శుభ్రం చేసుకునేలా చూడాలన్నారు.మరుగుదొడ్డిని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. ప్రతి పిల్లాడ్ని తల్లితండ్రులు అంగన్వాడీకి శ్రద్ధతో పంపాలని, ఆ విధంగా అంగన్వాడీలు రూపుదిద్దుకోవాలని అన్నారు. 18ఏళ్ల లోపు అమ్మాయిలను గుర్తించి, వారు చదువుకునేలా అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలు ఎక్కడ జరగకుండా చూడాలని, వీటి నిర్మూలనకు బాలల సంరక్షణ అధికారి జిల్లాలో ఉన్నారని, అమ్మాయిలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి,వాటి నివారణకు, ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి ఎం.ఎన్.రాణి, గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ ఒ.ప్రభాకరరావు,సీడీపీఓలు,సూపర్ వైజర్లు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత రాష్ట్రం కావాలి: ఎంపీడీవో

పార్వతీపురం రూరల్ నవంబర్ 27 (మేజర్ న్యూస్): బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితులను ఎవరు కూడా ప్రోత్సహించకూడదని ఇది చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలు లేని రాష్ట్రాన్ని అందరూ సమిష్టిగా సృష్టించుకోవాలని ఎంపీడీవో రూపేష్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహ రహిత రాష్ట్ర ఏర్పాటు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం మూలంగా బాలికలు ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇది చట్టరీత్యా నేరమన్నారు వీటిని ఎవరు ప్రోత్సహించకూడదని ముఖ్యంగా బాలికల తల్లిదండ్రుల అవగాహన కల్పించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. బాలిక విద్యను ప్రోత్సహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సింది అని సూచించారు. మండలంలోని పెద్ద బండపల్లి సెక్టర్ పరిధిలో గల అంగన్వాడి సూపర్వైజర్ బంగారమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వ్యతిరేకత దినోత్సవ ర్యాలీలో ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల నుంచి కార్యకర్తలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. బాలికల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని బాలిక విద్యను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని సూచించారు. ఈ ర్యాలీలో మహిళా కానిస్టేబుల్ శారదాంబ తో పాటు అంగన్వాడి కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంపాలెంలో అగ్ని ప్రమాదం : పూరిల్లు దగ్ధం

దేవరాపల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ : మండలంలోని వాలాబు గిరిజన పంచాయతీ నగరంపాలెంలో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తామర్ల కొండబాబుకు చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ ప్రమాదంలో 2 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి ఆ కుటుంబం కట్టు బట్టలతో రోడ్డున పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొండబాబు ఇంటి నుంచి కూలి పనికి వెళ్లిన తర్వాత తన భార్య దేవుడమ్మ ఇంటి వద్దనే ఇంట్లో పని చేస్తుండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా పెద్ద కేకలు వేసి ఏడుస్తూ ఉండడంతో గ్రామంలో ఉన్నవాళ్లు చూసి మంటలు అదుపు చేయటానికి ప్రయత్నించారు. అయినా ఇంటిలో ఉన్న బట్టలు 5 వేలు రూపాయలు నగదు, కట్ట మినుములు, వంట సామాన్లు కాలి బూడిదయ్యాయి. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి, బుజ్జి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి, ప్రభుత్వం నుంచి వచ్చే నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చేటట్లు చూస్తామని తెలిపారు.వీఆర్వో ఎం. ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి గోపీనాథ్, సంఘటన స్థలానికి చేరుకొని ఆస్తి నష్టాన్ని అంచనా వేసి తహసీల్దార్ లక్ష్మీదేవికి, రిపోర్ట్ అందజేశామని వారు తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిం చిన ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు...
- నాగూరులో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు

చీమలపల్లి మారుతూరు గ్రామాల్లో పాల రైతులతో నిరసనలు: సి ఐ టి యు

అచ్చుతాపురం నవంబర్ 27 మేజర్ న్యూస్..అచ్యుతాపురం మండలంలో చీమల పెల్లి మరియు మడుతురు గ్రామాల్లో పాల రైతులతో నిరసనలు తెలియజేస్తున్న పాల్ రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కర్రె అప్పారావు రైతు సంఘం జిల్లా నాయకులు బుద్ధ రంగారావు పాల్గొన రైతులు తో మాట్లాడుతూ తో మాట్లాడుత విశాఖ డైరీ అర్ధాంతరంగా ఆవుపాలకు మూడు రూపాయలు రేటు తగ్గించిందని దీని పెంచాలని గత

నెల 29వ తేదీని డైరీ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా జరిపామని మరియు నాలుగు జిల్లాల్లో గల ఎమ్మెల్యేలకు, మంత్రులకు, జిల్లా కలెక్టర్లకు దరఖాస్తులు ఇచ్చామని ఈ నేపథ్యంలో అసెంబ్లీలో పెద్ద చర్చ జరిగిందని ,హౌస్ కమిటీ వేయడానికి ఎమ్మెల్యేల తీర్మానం చేశారని అయినా డైరీ యాజమాన్యం తగ్గించిన పాల ధర ను పెంచలేదని దీన్ని నిరసనగా రెండు డిసెంబర్ 2024న గాజువాక వద్ద విశాఖ డైరీ ముట్టడి చేయడానికి రైతులు కదలాలని, పాలు ధర పెంచుకోవడమే కాకుండా బోనస్ సాధించాలని , దాన రేట్లు తగ్గాలని నినాదాలు చేశారు.

సిఐ గణేష్ అవగాహన కార్యక్రమం

అచ్చుతాపురం నవంబర్ 27 మేజర్ న్యూస్.. బ్రాండిక్స్ కంపెనీలో పనిచేస్తున్న బస్ డ్రైవర్లకు ట్రాఫిక్ పై ముత్తు పదార్థాలపై డిఎస్పి సత్యనారాయణ మరియు నిర్వహించారు. మంగళవారం రాత్రి బ్రాండేక్స్ కంపెనీలో పనిచేస్తున్న డ్రైవర్లు అందరికీ రోడ్డు భద్రత ట్రాఫిక్ సమస్యలు మరియు అతివేగం సంబంధించి డి.ఎస్.పి . కె.వి. సత్యనారాయణ స్థానిక సీఐ ఎం గణేష్ ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించారు వీరు మాట్లాడుతూ. ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ జరుగుతున్నటువంటి నేరాలు మరియు డ్రగ్స్ కు బానిసవ్వడం మత్తు పదార్థాలకు సంబంధించి ఏవేర్నెస్ ప్రోగ్రామ్స్ ను క్రియేట్ చేయడం జరిగింది. దీని యొక్క కార్యక్రమాని పరవాడ డివిజన్ డిఎస్పి కేవీ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్య ఎవరితో డ్రైవర్ల అందరినీ ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సై సుదర్శన్ రావు, వెంకట్రావు తమ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక కైట్స్ కాలేజ్ నందు సైబర్ నేరాల, డ్రగ్స్ పై

అవగాహన సదస్సు

సిఐ నమ్మి గణేష్

అచ్చుతాపురం నవంబర్ 27 మేజర్ న్యూస్...కై ట్స్ జూనియర్ మరియు డిగ్రీ కాలేజ్ నందు జరిగే అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా అచ్చుతాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నమ్మి గణేష్ విద్యార్థులు ను ఉద్దేశించి మాట్లాడారు సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ తప్పక అవగాహన చేసుకోవాలని ఈ సందర్భంగా వారు మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలపై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం మైనర్ గా ఉన్న విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండాలని, కొత్త వ్యక్తులతో పరిచయం చేసుకొని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు. అదేవిధంగా నిత్యజీవితంలో ఒక భాగమైన సెల్ఫోన్లను కేవలం చదువు కొరకు మాత్రమే సంబంధించిన వాటిని మాత్రమే చూసుకోవాలని, ఇతరత్రా వేరేవి చూసుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని చదువుకు ప్రాధాన్యత ఇస్తూ, అమ్మానాన్నల కష్టాన్ని గుర్తించాలని తెలిపారు. అప్పుడే కుటుంబానికి, కళాశాలకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఇక సైబర్ నేరాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, వాటిపైన చక్కటి అవగాహన చేసుకున్నప్పుడే, మన దగ్గర ఉన్న డబ్బు పదిలంగా ఉంటుందని తెలిపారు. సెల్ ఫోన్ లో ఏది పడితే అది డౌన్లోడ్ చేయడం, యాపులను డౌన్లోడ్ చేయడం, పరిచయం లేని వ్యక్తి, వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు తెలియజేయమని చెప్పినప్పుడు ఏ మాత్రమూ స్పందించకూడదని తెలిపారు. సైబర్ నేరాలపై మీ కుటుంబంతో పాటు ఇతరులు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చక్కటి చదువును కొనసాగిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. మీ భద్రత, మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని తెలిపారు.,అధ్యాపకులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని, మంచి గుర్తింపును పొందాలని తెలిపారు .ఈ కార్యక్రమం లో కళాశాల కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి డైరెక్టర్స్ విల్లూరి ప్రసాద్ ,అడిగర్ల శంకరరావు ,పోలీసు సిబ్బంది బంగార్రాజు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గోన్ సంచులు అందించాలి... రైతు సంఘ నాయకులు

సీతానగరం నవంబర్ 27 మేజర్ న్యూస్: రైతులకు సకాలంలో గోన్ సంచులు అందించాలని రైతు సంఘం నాయకులు రెడ్డి లక్ష్మణ నాయుడు బోరపరెడ్డి అప్పారావు బి నారాయణస్వామి ఆర్ ఈశ్వరరావు కోరారు సీతానగరం తాసిల్దార్ కార్యాలయం కు వచ్చిన జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభించినప్పటికీ రైతులుకు గోన్ సంచులు పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదని అలాగే ట్రాన్స్పోర్ట్ కు ఇబ్బందులు పడుతున్నారన్నారు రైతులు ధాన్యాన్ని కళ్ళలోన పొలాల్లోనే నిలవలు బస్తాలతో ఉన్నాయని వెంటనే ట్రాన్స్ పోర్ట్ కనిపించాలని రైతుల వద్ద నుండి మిల్లర్లు 80 కేజీలు బస్తాలకు 84 కేజీల వరకు తీసుకుంటున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని జెసికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ ఏ ఏ గ్రామాలలో రైతులకు గోన సంచి అందుబాటులో వాటి యొక్క పూర్తి వివరాలు తెలపాలని . తక్షణమే చినబోగిలి రెడ్డి వాని వలస గ్రామాలలో గోనె సంచులను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు.

ఇంటూరి రవి కిరణ్ మీద 20 తప్పుడు కేసులు

- స్టేషన్లకు తిప్పుతున్నారు
- ఇద్దరు సీ ఐ ల వేధింపులు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ సుజన

విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్ న్యూస్ :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఇంటూరి రవికిరణ్ భార్య ఇంటూరి సుజన విశాఖపట్నం డాబా గార్డెన్స్ లో గల ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియాతో మాట్లాడారు. తన భర్త ను స్టేషన్లకు తిప్పు తున్నారు. కేసులు పెడుతున్నారు. ఎఫ్ ఐ ఆర్ కాపీలు ఇవ్వడం లేదు. ఆయనతో సంతకాలు చేయిస్తున్నారు. ఆరోగ్యం బాగోలేదు. స్టంట్ వేశారు. ఎనిమిది గంటలు విశ్రాంతి రాజమండ్రి నుంచి కురుపాం తీసుకు వెళ్ళారు. నడవ లేని స్థితిలో వున్నారు. కుటుంబం ఇబ్బందులు పడుతోంది. సోషల్ మీడియా లో ఏ పిస్తులు పెట్టారో స్పష్టం చేయాలి. 20 కేసులు నమోదయ్యాయి అన్నారు. దువ్వాడ సి ఐ మల్లేష్, రాజ మాండ్రి సి ఐ బాజిలాల్ దురుసుగా మాట్లాడారు, మిస్ బిహేవ్ చేశారు అని గుర్తు చేశారు. గత 13 ఏళ్లుగా వైసిపి లో వుంటున్నాం. విశాఖ సెంటర్ జైలు లో వుంచారు. తాము మధురవాడలో నివాసం వుంటున్నారు. ఎం ఆర్ పేట స్టేషన్ లో సంతకాలు చేయాలి అంటూ పోలీసులు ఒత్తిడి చేస్తున్నారు. 55 వార్డు కార్పొరేటర్ కే వీ ఎన్ శశి కళ మాట్లాడుతూ, వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ రవి కిరణ్ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులతో వేధిస్తుందని, అరెస్టు చేసి నపుడు భార్య కు కూడా సమాచారం ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంలో ఇటువంటి వేధింపులు సరికాదు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ మీద ఎన్నో పోస్టింగ్స్ పెట్టిన వారి మీద ఏం చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. సుమోటో గా తీసుకుని కోర్టు న్యాయం చేయాలి అని కోరారు.

మీడియా సమావేశంలో 12 వార్డు కార్పొరేటర్ అక్కర మాని రోహిణి, 9 వార్డు కార్పొరేటర్ స్వాతి దాసు, 20 వార్డు కార్పొరేటర్ సక్కెళ్ళ లక్ష్మి, పాల్గొన్నారు.

హెరిటేజ్ డైరీ పాడి రైతులకు

అవగాహన సదస్సు కల్పిస్తున్న డైరీ సిబ్బంది

అచ్చుతాపురం నవంబర్ 27 మేజర్ న్యూస్..హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు హెరిటేజ్ హెరిటేజ్ డైరీ డాక్టర్ శ్రీనివాస్ పశు దాన రేటు తగ్గింపు పాడిరైతులకు తెలిపారు. వాడచీపురుపల్లి గ్రామం హెరిటేజ్ పాడి రైతులకు హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి తులసి నాయుడు రైతులు అందరితో మాట్లాడి పాడి రైతులు దృష్టిలో పెట్టుకొని హెరిటేజ్ డైరీ పశు దాన ఫీడు రేటు తగ్గించినట్లు హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి తులసినాయుడు తెలిపారు హెరిటేజ్ డైరీ డాక్టరు శ్రీనివాస్ గారు పాడి రైతులందతో మాట్లాడుతూ పాలు పోసిన పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అందించబడును తెలిపారు అంతేకాకుండాఅదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ పోట్టేటందుకు) రాయితీ పైన 500 రూపాయలు లకు చెయ్యబడును హెరిటేజ్ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు అంతేకాకుండా ప్రతి ఆరు నెలలకి బోనస్ అందజేయబడుతుందని తెలిపారు పాడి రైతు అందరితో మాట్లాడి పాడి రైతులు కష్టాలను తెలుసుకున్నారు జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి

రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి ఇంత చేయబడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు హెచ్ పి ఆర్ పి. సన్యాసమ్మ వెంకట్రావు అప్పారావు రాంబాబు రాధ మొదలైన పాడి రైతులు పాల్గొన్నారు.

గొంగాడ రామారావు సేవలు సమాజానికి ఎంతో అవసరం

- మండల టిడిపి అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



మక్కువ , నవంబర్ 27, మేజర్ న్యూస్ :

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఏ వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గొంగాడ రామారావును ఘనంగా సత్కరించారు. బుధవారం నాడు వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల టిడిపి అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొంగాడ రామారావును ఘనంగా సత్కరిస్తూ ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు గ్రహించి తమ గ్రామానికి, తమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎంతో కీర్తిని తెచ్చి పెట్టారని ఆయన అన్నారు. గొంగాడ రామారావు లాంటి ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని గుళ్ల వేణుగోపాలనాయుడు అన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించే శక్తి , దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మహోన్నత వ్యక్తులు మన నేటి ఉపాధ్యాయులేని ఆయన అన్నారు. బావి భారత పౌరులను తీర్చిదిద్దే గొంగాడ రామారావు లాంటి ఉపాధ్యాయునికి రాష్ట్రస్థాయిలో అవార్డు పొందడం అందరికీ గర్వకారణమేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాన ఉపాధ్యాయరాలు దేవి తో పాటు టిడిపి నాయకులు డాక్టర్ పి మల్లేశ్వరరావు, తూరుమామిడి సర్పంచ్ రెడ్డికిష్టం నాయుడు, కొయ్యనపేట మాజీ సర్పంచ్ కుయ్యాన కాసినాయుడు, కాశీపట్నం మాజీ ఎంపీటీసీ కోట శంకరనాయుడు, కవిరిపల్లి విశ్రాంతి ఉపాధ్యాయులు పెంట సత్యం, చెముడు టిడిపి నాయకులు గొంగాడి భోషారావు తదితరులు మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు గ్రహించిన గొంగాడ రామారావు లాంటి ఉపాధ్యాయుల సేవలు సమాజానికి, విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరమని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులతో పాటు పలువురు ఉపాధ్యాయులు , సిబ్బంది హాజరయ్యారు.

పబ్లిక్ పరీక్షలకు దీక్షగా చదవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతిరావు

పార్వతీపురం రూరల్ నవంబర్ 27 (మేజర్ న్యూస్): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థిని, విద్యార్థులు శారీరక భయాన్ని వదిలి దీక్షగా పట్టుదలగా పరీక్షలకు సిద్ధం కావాలని డిఇఓ తిరుపతిరావు సూచించారు. మండలంలోని పెద్ద బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అయినా ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల యొక్క మానసిక స్థితి ఏ విధంగా ఉన్నది వారి యొక్క విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయన్న దానిపై స్టడీ అవర్ ను పరిశీలించారు. విద్యార్థులంతా అసెంబ్లీగా ఏర్పడి కలిసికట్టుగా చదువుకోవాలని ఎవరికైనా అనుమానాలు ఉంటే ఉమ్మడిగా చర్చించుకుని అప్పటికీ పరిష్కారం కాకపోతే ఉపాధ్యాయులను సంప్రదించుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల యొక్క పరిసర ప్రాంతాలను వంటశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ధైర్యాన్ని నింపి అభినందనలు తెలిపారు. దీక్షగా పరీక్షలకు సిద్ధమైతే తప్పనిసరిగా మంచి ఫలితాలు సాధించగలమని వ్యక్తిగత భయాన్ని వదిలి ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలన్నారు. ఆయన వెంట ఇంచార్జ్ హెచ్ఎం శశిధర్ కుమార్ సీనియర్ ఉపాధ్యాయులు ఈశ్వరరావు, అమరాపు సూర్యనారాయణ, మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

కే.కోటపాడు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద

భారీ అన్న సమర్పణ

కార్తీక మాసం పరిష్కరించుకొని విశ్వబ్రాహ్మణులు వేడుకలు

కె. కోటపాడు. నవంబర్ 27 (మేజర్ న్యూస్) :

అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం, కె కోటపాడు గ్రామంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా బుధవారం ఉదయం శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. కార్తీక మాసం మరియు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 416 వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం 6 గంటల నుండి ఆలయంలో లోక కళ్యాణార్థం శాంతియాగం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో సుమారుగా 3000 మంది భక్తులుకు అన్నప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 5 గంటల నుండి కె. కోటపాడు పురవీధుల్లో భారీ గా ఊరేగింపు, మందు గుండు సామగ్రితో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కె కోటపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంజరపు బ్రహ్మాజీ, సాతివిల్లి వాసు, ఇంజరపు కృష్ణ, పండూరి వీరాచారి, , ఇంజరపు సురేష్, వెదురుపర్తి వెంకట్రావు, పండూరి సన్యాసిరావు, పండూరి రాజు, తేజ, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, యూత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డైట్ లో సందడిగా సంప్రదాయ నృత్య పోటీలు

నెల్లిమర్ల, నవంబరు 27, మేజర్ న్యూస్ :నెల్లిమర్ల పట్టణ పరిధిలోని వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలలో జిల్లాస్థాయి బాల్ రంగ్ సంప్రదాయ నృత్య పోటీలు బుధవారం సందడిగా జరిగాయి. ఈ పోటీల్లో

మొయిద విజయరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కర్రసాములో ఉత్తమ ప్రదర్శన కనబరిచి, ప్రథమస్థానంలో నిలిచారు. వారికి ప్రిన్సిపాల్ పగడాలమ్మ సర్టిఫికేట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామకృష్ణారావు, ఈశ్వరరావు, రవికుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానంతో ఎన్ పి సి ఐ ఖాతాలు

పోస్ట్ ఆఫీస్ లో తెరవండి

తపాలా శాఖ అనకాపల్లి డివిజన్ సూపరిండెంట్ కే శ్రీనివాస్

అచ్చుతాపురం నవంబర్ 27 మేజర్ న్యూస్...కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను నేరుగా నగదు రూపంలో లబ్ధిదారులు పొందటానికి ఆధార్ అనుసంధానంతో కూడిన ఎన్.పి.సి.ఐ ఖాతాలను పోస్ట్ ఆఫీస్ లో తెరవాలని పోస్టల్ డిపార్ట్మెంట్ అనకాపల్లి డివిజన్ సూపరిండెంట్ కే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ తో ఎన్ పి సి ఐ ఖాతాలో తెర వడం తెలియక లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. అనకాపల్లి డివిజన్లో 2.6 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా పోస్ట్ ఆఫీస్ ద్వారా 25000 మంది ఎన్ పి సి ఐ అనుసంధానంతో ఖాతాలు ప్రారంభిం చారని ఆయన పేర్కొన్నారు. ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సర్వీస్ ద్వారా ఆధార్ అనుసంధానం తీసుకునే అవకాశం పోస్టల్ శాఖ కల్పించింది.

టిడిపి సభ్యత్వ కార్యక్రమానికి విశేష స్పందన

నెల్లిమర్ల, నవంబరు 27, మేజర్ న్యూస్: టిడిపి సభ్యత్వ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని ఏపీ మార్కెఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగార్రాజు తెలిపారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట 19వ వార్డులో గురువారం నిర్వహిస్తున్న టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని కర్రోతు పరిశీలించారు. సభ్యత్వం చేయించుకుంటే ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పారు. ఇంటింటికీ సభ్యత్వకార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, నాయకులు కాళ్ల రాజశేఖర్, కాళ్ల సత్యవతి పాల్గొన్నారు.

రైతులు లాభసాటి పంటలు వేసుకోవాలి

- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి
- త్వరలో దేవరాపల్లిలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు
- రైతులకు విత్తనాలు పంపిణీ

దేవరాపల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ : ప్రతి రైతు లాభసాటి పంటలు వేసుకుంటే ఆర్థికంగా బలపడతారని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి రైతులను కోరారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద బుధవారం రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చిన వేరుశెనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి అధ్యక్షతన రైతులకు పంపిణీ చేశారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులంతా లాభసాటి పంటలు వేసుకుంటే మంచి ఫలితాలు పొందుతారన్నారు. వీటితో పాటు అధికంగా కూరగాయలు పంటలు వేసుకోవాలని సూచించారు. త్వరలో మండలంలోని కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. రెండేళ్లలో పోలవరం పూర్తవుతుందని రైవాడ నీటిని పూర్తి స్థాయిలో రైతులకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. త్వరలో ధాన్యం కొనుగోలు

కేంద్రాలు ప్రారంభిస్తామని, ధాన్యం వేసిన వారం రోజుల్లోగా వారి ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. రైతుకు మేలు జరగాలి, క్షేమంగా ఉండాలి అనే భావనతో టిడిపి ప్రభుత్వం చూస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి ఎల్.వై కాంతమ్మ మాట్లాడుతూ 96 క్వింటాలు వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 30 కేజీలు బస్తా పూర్తి ధర రూ. 2, 880 కాగా ప్రభుత్వ రాయితీ రూ.1152, పోను రైతు రూ. 1728 రూపాయలు చెల్లించాలని తెలిపారు. వీటితో పాటు మినుములు 8. 5 క్వింటాలు వచ్చాయని, వీటికి 4 కేజీల బ్యాగ్ ప్రభుత్వ రాయితీ పోను, రూ. 398 చెల్లించాలన్నారు. పెసలు 2 క్వింటాలు వచ్చాయని, వీటితో పాటు రాగులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు సర్పంచులు సబ్బవరపు పెంటమ్మ, ఆదిరెడ్డి వరలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సిహెచ్ సూర్యనారాయణ, తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ 'అక్కేన మధు'కు ఘనసన్మానం

శాలువకప్పి సన్మానించిన టిడిపి నాయకులు

టిడిపి నాయకులు బలరాం ఆధ్వర్యంలో సన్మానం

గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్: రాష్ట్ర కొప్పలవెలమ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావుకు మండల

పరిధిలోని గొల్లవానివలస గ్రామంలో అరుకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ రైతు విభాగం కార్యదర్శి కండేన బలరానాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించా రు. ఈసందర్భంగా రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మధు సూదనరావును ఘనంగా సన్మా నించారు. ఈమేరకు కండేన బలరా నాయుడుతో పాటు అక్కేన నారా యణరావు, నగిరెడ్డి పోలినాయుడు, గులిపల్లి రామారావు, గులిపల్లి శంకర్రావు, తదితరులు మధుసూ దనరావుకు శాలువ కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

నేడు నీటిసంఘాల ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం

ఇరిగేషన్ ఏ ఈ ఈ ప్రవీణ్ సాగర్ వెల్లడి

ఎంపిడిఓ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం

గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్: త్వరలో నిర్వహించనున్న సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి నియమించిన ఎన్నికల సిబ్బందికి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురు వారం శిక్షణా కార్యక్రమను నిర్వహించడం జరుగుతుందని మండల ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబటి ప్రవీణ్ సాగర్ తెలిపారు. మండలా నికి సంబంధించి 13 సాగునీటి చెరువులతోపాటు, తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడి, ఎడమ కాలువలకు నీటి సంఘాలు ఎన్ని కలు జరగనున్నాయన్నారు. అదే విధగా ఒట్టిగెడ్డ రిజర్వాయర్ పరిధిలో సాగునీటి సంఘాలు ఎన్నికలు జరగనున్నాయని ఏఈ ప్రవీణ్ సాగర్ తెలిపారు. ఈమేరకు సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి నియమించిన ఎన్నికల అధికారులు విధిగా శిక్షణ కార్యక్రమకు హాజరు కావాల్సి ఉందని పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 27, మేజర్న్యూస్

గుమ్మ లక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంకల్పం పేరుతో బుధవారం ఎల్విన్ పేట పోలీసులు ఫిర్యాదులు పెట్టెను ఏర్పాటు చేశారు. డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతంలో ఎవరైనా గంజాయి, కొకైన్ వంటి మాదకద్రవ్యాలు వినియో గించినట్లు విద్యార్థుల దృష్టికి వస్తే పేపర్ ద్వారా ఫిర్యాదులు పెట్టిలో వేయవచ్చని ఎల్విన్పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి అన్నారు. ఈ ప్రాంతంలో గంజాయి వంటి మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ప్రిన్సిపాల్ శ్రీ వరం, ఎస్ఐ బిడ్డిక శివప్రసాద్ ఉన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యం అన్నారు. పిల్లలు ఎదగడానికి, వృద్ధి చెందడానికి సురక్షితమైన వాతావరణం అవసరమన్నారు. దేశ వ్యాప్తంగా బాల్య వివాహాలను నిర్మూలించడానికి, ప్రయత్నాలను ముమ్మరం చేయడంలో భాగంగా కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి చేతుల మీదుగా "బాల్ వివాహ్ ముక్త్ భారత్" క్యాంపెయిన్ ను బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు నిర్మూలనకు అసాధారణ కృషి చేసిన కొందరు వ్యక్తులతో, బాల్యవివాహాలు ఎదుర్కోని విజయం పొందిన ఎంపిక చేసిన 9 మంది పిల్లలతో వర్చువల్ గా వారి అనుభావలను కేంద్ర మంత్రివర్యులతో మాట్లాడారు. బాల్యవివాహాలు ఎదుర్కోవడంలో వారి విజయాల గురించి మాట్లాడటానికి ఎంపిక చేసిన 9 మంది పిల్లలలో శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేట గ్రామానికి చెందిన బుచ్చ రమణమ్మతో మంత్రి వర్చువల్ గా మాట్లాడారు.

బుచ్చ రమణమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తనకు 14 సంవత్సరాల వయస్సులో వివాహం చేశారని, సదరు విషయం సమగ్ర బాలల పరిరక్షణ విభాగం, శ్రీకాకుళం వారికీ తెలిసి తన తల్లిదండ్రులకు పలుమార్లు కౌన్సిలింగ్ నిర్వహించి వివాహంను రద్దు చేయించారని, ప్రస్తుతం బి.టెక్ చదువు పూర్తీ చేసుకొని, ఐటి సొల్యూషన్ కంపెనీ, హైదరాబాద్ లో జాబ్ చేస్తూ, మరెంతో మంది బాలికలకు తన అనుభవాలను పంచుకుంటూ, బాల్యవివాహాలు నిర్మూలనకు తనవంతుగా సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నానన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు అందరి సహకార అవసరం

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హాజరైన అందరితో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు దేశంలో ఒక పెద్ద సమస్య ఈ సమస్యను ఆదిగమించడానికి అందరి సహకారం అవసరమన్నారు. బాల్య వివాహాల కారణంగా వారి జీవితాల్లో పెను మార్పులు ఉత్పన్నమవుతాయన్నారు.

ఈ వర్చువల్ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి శాంతిశ్రీ, పిఓ ఎం.మల్లేశ్వర రావు, పి ఓ ఐ.ఎల్. నాయుడు వివిధ కళాశాలల నుండి విద్యార్థినులు, ఒన్ స్టాప్ సెంటర్ కోఆర్డినేటర్ హిమబిందు, కార్యాలయ సిబ్బంది తదితరులు హాజరైయారు.

రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా కృషి చేయాలి

- **జిల్లా ప్రకృతి వ్యవసాయం డి.పి.ఎం పి. షణ్ముఖరాజు..**
- **మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు పండించాలి**
- **"జట్టు"లో ముగిసిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల శిక్షణ కార్యక్రమం**

గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్: మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి నూతన పద్ధతులు పాటించడంతోపాటు, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు పండించాలని పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ పి షణ్ముఖరాజు ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు సూచిం చారు. తోటపల్లి జట్టు ట్రస్టు నూతన కార్యాలయ ప్రాంగణంలో గడిచిన ఐదు రోజుల నుండి గరుగుబిల్లి , జి.ఎం .వలస, బలిజిపేట మండ లాలకు చెందిన 60 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు నిర్వ హిస్తున్న శిక్షణా కార్యక్రమం బుధవారం ముగింపు సందర్భగా జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా డి పి ఎం షణ్ముఖరాజు మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ వున్న పంటలు పండించడతో పాటు, తక్కువ విస్తీర్ణంలో పలు పంటలు పండించి రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే టట్లు చేయవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సార్వత్రిక సూత్రాలు గురుంచి వివరించడం మరియు ఈశిక్షణలో నేర్చుకున్న అంశాలు తూచ తప్పకుండా కార్య కర్తలు ముందస్తుగా పాటిస్తూ వారి యొక్క గ్రామ%శీ%లోని రైతులు పాటిం చేటట్లు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అత్యంత ప్రాధా న్యత ఇస్తున్నందున రైతులు, కార్యకర్తలు వాటిని సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా పయనించాలని అందుకు మహిళలు భాగస్వామ్యం కూడా అత్యంత అవసరమన్నారు. ప్రస్తుత పరిస్థితులలో పెట్టుబడులు పెరిగి, దిగుబడులు తగ్గిపోవడం, రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతున్న సందర్భంలో ప్రకృతి వ్యవసాయంలోని అన్ని పద్ధతులు పాటించి అధిక అధిక దిగుబడులు మరియు అదిక ఆదాయం పొందే టట్లు కార్యకర్తలు, రైతులకు తగు చూచనలు- సలహాలు అందజే యాలని సూచించారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా మండలం లోని దత్తివలస గ్రామంలో జామి వెంకటనాయుడు రైతు పొలంలో ఎనీ టైం మోడల్(పలు పంటలు) పరిశీలించడం ఆదాయం- వ్యయా లు తెలియజేశారు. సామూహిక ఘనజీవామృతం తయారు చేసే విధానమును వివరించారు.ఈకార్యక్రమంలో ఎన్.ఎఫ్.ఏ.లు వై. తిరుపతి, వై .ముసలయ్య, గొల్లు అన్నపూర్ణ ,సిహెచ్ .శారద, దేవీ ప్రసాద్, జట్టు ట్రస్ట్ సిబ్బంది గొళ్ళు మురళీమోహన్, మరడాన గౌరీశం కర్రావు, మూడు మండలాల కార్య కర్తలు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 7సం.ల కఠిన కారాగారం, జరిమానా

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విజయనగరం క్రైమ్, నవంబరు 27, మేజర్ న్యూస్:

విజయనగరం మహిళా పోలీసు స్టేషన్లో 2022 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విజయనగరం జిల్లా పూసపాటి రేగ మండలం గుంపాం గ్రామానికి చెందిన లెంక శ్రీనివాసరావు (23సం. లు)కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కె.నాగమణి గారు 7సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.2,000/-లు జరిమానా విధిస్తూ నవంబరు 7న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ నవంబరు 27న తెలిపారు.

వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలానికి చెందిన 9 సంవత్సరాల మైనరు బాలికను విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం, గుంపాం గ్రామానికి చెందిన నిందితుడు లెంక శ్రీనివాసరావు (23 సంఎలు) అనే వ్యక్తి సదరు బాలికను కొత్తగా నిర్మిస్తున్న భవనంపైకి తీసుకుకొని వెళ్ళి, అత్యాచారం చేయడానికి ప్రయత్నం చేసినట్లు బాలిక తల్లి విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ కె.టి.ఆర్ లక్ష్మి పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ కేసును అప్పటి దిశా మహిళా పిఎస్ సిఐ ఎం.శేషు దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తి అయ్యే విధంగా మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి చర్యలు చేపట్టగా, నిందితుడు లెంక శ్రీనివాసరావు (23సం.లు) మైనరు బాలికపై అత్యాచారంకు పాల్పడినట్లుగా నేరం రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు శ్రీమతి కె.నాగమణి గారు నిందితుడికి 7 సం.లు కఠిన కారాగారం, రూ.2,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు.

ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున మాజీ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మావూరి శంకరరావు వాదనలు వినిపించగా, మహిళా పోలీసు స్టేషన్ సిఐ ఈ.నర్సింహమూర్తి పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుల్ జి.ఎస్.నాయుడు, సి.ఎం.ఎస్. హెడ్ కానిస్టేబులు సిహెచ్. రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరు పర్చారన్నారు. పోక్సోకేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

టీకా కార్యక్రమం పరిశీలన: జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్

పార్వతిపురం రూరల్ నవంబర్ 27 (మేజర్ న్యూస్): చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సకాలంలో టీకాల కార్యక్రమం పూర్తిస్థాయిలో జరగాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి టి. జగన్మోహనరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో గల 16 వ వార్డులో(కొత్త బెలగం1) వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని బుధవారం పరిశీలించారు. టీకాలు వేయాల్సిన అర్హులైన పిల్లలు,గర్భిణీ వివరాలు రికార్డులో పరిశీలించి షెడ్యూల్ ప్రకారం ఎంతమందికి వేయాల్సి ఉంది సంబంధిత తేదీలు పరిశీలించి పిల్లల తల్లిదండ్రులకు ముందస్తుగా సమాచారం అందజేసారా అని అడిగి తెలుసుకున్నారు.వ్యాక్సిన్ క్యారియర్ లో టీకా వయల్స్,వాటి వివిఎం, అందుబాటులో ఎన్ని సిరంజీలు ఉంచారు తనిఖీ చేశారు. టీకాలకు వినియోగించిన సిరంజీల సూదులను వెంటనే హబ్ కట్టర్ సాయంతో కట్ చేయాలని ఆదేశించారు. టీకా కార్డులను తనిఖీ చేసి పిల్లలందరికీ సకాలంలో టీకాలు వేయడం జరుగుతుందన్నారు.పిల్లలకు వారి వయస్సు ను బట్టి వేయాల్సిన వ్యాధినిరోధక టీకాలు సకాలంలో పూర్తి చేసేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వారి పరిధిలో టీకా నిర్వహించే ప్రదేశం ముందుగా తెలియజేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. టీకా కార్యక్రమ వివరాలు అదే రోజూ ఆర్సిహెచ్ పోర్టల్ లో నమోదు పూర్తి చేయాలని, ప్రస్తుత సీజన్ లో శ్వాస సంబంధిత సమస్యలు, న్యుమోనియా లక్షణాలున్న పిల్లలను సత్వరమే గుర్తించాలన్నారు.

డిసెంబర్ 9 ,12 న జీవీఎంసీ 3, 4 జోన్ లలో బహిరంగ వేలం నిర్వహణ

విశాఖపట్నం, నవంబర్ 27 (మేజర్ న్యూస్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3, 4 జోన్లలో డిసెంబర్ 9 ,12 తేదీలలో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, కళ్యాణ మండపం, మార్కెట్లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆయా జోనల్ కమిషనర్లు కె .శివప్రసాద్, మల్లయ్య నాయుడు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ 3వ జోన్ (ఆశీల్ మెట్ట) పరిధిలో గల వివిధ వాణిజ్య సముదాయములలో ఖాళీగా ఉన్న షాపు రూములు 3 సంవత్సరములు కాలమునకు గుత్త కి ఇచ్చుటకుగాను 2024 డిసెంబర్ 12వ తేదీ ఉదయం 11.00 గంటలకు విశాఖపట్నం ఆశీల్ మెట్ట జోన్-3 కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ కె శివప్రసాద్ తెలిపారు. అలాగే 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.35, నియర్ స్ప్రింగ్ రోడ్) గ్రౌండ్ ఫ్లోర్ నందు 9,10,11, 12,13() 15() షాపు రూములు మరియు మొదటి అంతస్తు నందు 2(%ాజ) ఉ 3,4, 5,6,7,9,10,11,12,13,14,15() షాపు రూములు, జగదాంబ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31) 3,5,14%ఉ13(ాు%) షాపు రూములు, పాత బస్ స్టాండ్ ఫేస్-2(వార్డు నెం.35) 1,2,3,4,5,6,8,10,11,13,14 (ాజ), 9(), 12() షాపు రూములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.39, లక్ష్మిటాకీస్ దగ్గర) 1,4,6,7,11, 12(ఉ 8), షాపు రూములు, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31, నియర్ జివిఎంసి, జోన్-4 ఆఫీసు) 9(ఫస్ట్ ఫ్లోర్) షాపు రూము, అంబేద్కర్ కళ్యాణ మండపం (వార్డు నెం.37), రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి రోడ్ సైడ్ మార్కెట్లును గుత్తకు ఇచ్చేందుకు 2024 డిసెంబర్ 9వ తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు తెలిపారు.

సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు ఆయా జోన్ల కార్యాలయాల పని వేళలో 3, 4 జోన్ల కార్యాలయం లోని పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, ఎం. మల్లయ్య నాయుడు తెలిపారు.

కబ్జాదారులపై

అధికారుల చర్యలేవి

(మొదటి పేజీ తరువాయి)

మాటలు పెడ చెవిన పెట్టారా లేదా తెలియదనుకున్నారో ఏమో గానీ దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందాన పార్టీ అధికారంలో వుండగానే నాలుగు పనులు పూర్తి చేసుకోని కోట్లు సంపాదించాలని కొందరు నాయకులు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే గాజువాక మండలం దువ్వాడ సర్వే నెం. 140/5, సబ్బవరం మండలం వెదుర్ల నరవ సర్వే నెం.118తో పాటు జగ్గారాజుపేట సర్వే నెం.2లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు పాల్పడు తున్నారు. సుమారు 30 కోట్లు విలువ చేసే సర్కారు భూమిని చదును చేసి ప్రహరీగోడ నిర్మిస్తున్న స్థానిక వీఆర్ఓ , తాసిల్దార్ ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని విషయం. ఈ ప్రభుత్వ స్థలం అటు సబ్బవరం మండలానికి గాజువాక మండలానికి సరిహద్దు లో ఉండడం వలన గతంలో ఒకరిపై ఒకరు మీదంటూ మీదంటూ చర్యలు తీసుకోకుండా వెనకడుగు వేయడంతో స్థానిక సమాచారం మేరకు జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేయగా. అప్పటి జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశాలతో అప్పటికే నిర్మించిన వున్న ప్రహరీగోడను మొత్తం నేలమట్టం చేసి ఇది ప్రభుత్వ స్థలమని హెచ్చరికబోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనపర్చుకోని హెచ్చరిక బోర్డులు పెట్టేరా తప్ప అక్రమార్కులపై భూ కబ్జా కేసులు కట్టకపోవడంతో మళ్లీ ప్రస్తుతం అదే ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వ అధికారులు పెట్టిన హెచ్చరిక బోర్డును దొంగలించి అధికారులకే సవాల్ విసురుతూ నా జోలికి వస్తే ఖబర్దార్ అంటూ కబ్జాదారులు ప్రభుత్వ స్థలాన్ని యదావిధిగా కబ్జాకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వ అధికారులు రక్షించాల్సి ఉన్నప్పటికీ అక్రమార్కులు ఆ స్థలాన్ని తన ఆధీనంలో పెట్టుకోని రక్షణ గోడ నిర్మించడం చర్చాంశంగా మారింది. 30 కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని పదేపదే కబ్జా చేస్తుంటే కబ్జాకు పాల్పడిన వారిపై ల్యాండ్గ్రాబింగ్ కేసులు నమోదు చేయకుండా కబ్జాదారులకు సహకరించడంతో నాకు ఎదురు లేదు అంటూ ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ పంచన చేరి 30 కోట్లు విలువ చేసే సర్కారు భూమిని నాయకులకు తృణమో ఫలమో ఇచ్చి కాజేసే పనిలో నిమగ్నమయ్యారు అక్రమార్కుడు. ఈ అక్రమణలు వెనుక ఒక పచ్చచొక్కా నాయకుడు చక్రం తిప్పుతున్నట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వానికి తలవొంపులు తెస్తున్న ఇలాంటి నాయకులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అంతేకాకుండా గత జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో నేలమట్టం చేసి బోర్డు పెడితే ప్రస్తుత అధికారులు ఎందుకు ఆ భూమిని కాపాడలేకపోతున్నారు. అక్రమార్కులకు ఎందుకు సహకరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలం రాత్రికి రాత్రే మంత్రాలతో సర్వే నెంబర్లు మారిపోతాయా అంటూ పలువురు ఎద్దేవా చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని రెవిన్యూ అధికారులు కాపాడలేకపోతున్నారని పలువురు అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా రెండు జిల్లాల కలెక్టర్లు తక్షణమే స్పందించి 30 కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని రక్షించాలని , అదేవిధంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించాలి

-ఎంఈఓ విజయ్ కుమార్

నెల్లిమర్ల, నవంబరు 27, మేజర్ న్యూస్:విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించే దిశగా బోధన చేపట్టాలని ఎంఈఓ ఈపు విజయ్ కుమార్ సూచించారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను, విద్యార్థుల హాజరు పట్టీలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థుల సంఖ్య, కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రధానాచార్యులు ఎం శ్రీనివాసరావును ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు అవసరమైన ఇతర అంశాలను నేర్పించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు.

లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాను మర్యాదపూర్వకంగా కలిసిన

అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

(మొదటి పేజీ తరువాయి)

రఘురామ కృష్ణ రాజు లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా ను త్వరలో జరుగనున్న 16వ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నూతన సభ్యుల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఆహ్వానించారు. ఓం బిర్లా ఆహ్వానాన్ని గౌరవంగా స్వీకరించి, ప్రతిపాదిత అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి లోక్సభ కార్యాలయం ద్వారా అవసరమైన అన్ని సహాయాలు అందించనున్నట్లు హామీ ఇచ్చారు.

వాయుగుండం పట్ల రైతులు జాగ్రత్తలు వహించండి

మండల వ్యవసాయ శాఖ అధికారి

ఎస్ అవినాష్.....

సీతానగరం, నవంబర్ 27 (మేజర్ న్యూస్): రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ నుండి నుండి ఇచ్చిన సమాచారాన్ని బట్టి మండల మండల వ్యవసాయ శాఖ అధికారి రైతులకు తగు సూచనలు చేశారు. ముఖ్యంగా ఎవరైతే పంటలు కోత మొదలు పెడుతున్నారో వాళ్లు వాయిదా వేసుకోవాలని . అదేవిధంగా పంట కోసినటువంటి రైతులు ధాన్యం తడవకుండా బరకాలను కప్పుకొని తగు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బంది . రైతులు పాల్గొన్నారు.

ఠాగూర్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

-మృతిని కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి సిపిఎం ,సిఐటియు నాయకుల డిమాండ్

పరవాడ నవంబర్ 27 మేజర్ న్యూస్: ఫార్మా సిటీలో గల ఠాగూర్ ఫార్మా కంపెనీలో విషవాయువులు లీకైన ఘటనలో 9 మంది కార్మికులు అస్వస్థకు గురవ్వగా ఒక కార్మికుడు మృతిచెందాడు. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి కోటీ రూపాయాలు నష్టపరిహారం ఇవ్వాలని, అస్వస్థకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి కంపెనీ యాజమాన్యం పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం, సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.మంగళవారం రాత్రి విష రసాయన వాయువులు లీకై 9 మంది కార్మికులు అస్వస్థకు గురయ్యారు.

వీరిని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అభిత్ బాస్ (23) అనే కార్మికుడు చికిత్స పొందుతూ మృతిచెందగా, మరో ఇద్దరు కార్మికులు సిహెచ్.వీరశేఖర్, టి.చిన్నికృష్ణల పరిస్థితి విషమంగా వుంది. ఈ సంఘటన బాహ్య ప్రపంచానికి తెలియకుండా వుండేందుకు గుట్టుచప్పుడు కాకుండా రహస్యంగా యాజమాన్యం వారిని తరలించింది. ఈ విషయం తెలిసిన వెంటనే సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యన్నారాయణ కంపెనీలో ప్రమాదం జరిగిన ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలను యాజమాన్యాలు గాలికి వదిలేస్తున్నాయని, భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్మికులకు పని ప్రదేశాల్లో భద్రత లేకుండా పోతుందని, లాభాలే పరమావదిగా యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి తప్ప కార్మికుల ప్రాణాలు పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాల పట్ల ఉదాసీనంగా వుండడం వల్లే తరుచూ ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు.

బుడా చైర్మన్‌గా భాధ్యతలు చేపట్టిన లక్ష్మం నాయుడు

బొబ్బిలి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బొబ్బిలి పట్టణం బుడా ఆఫీసులో చైర్మన్‌గా బుధవారం తెంటు లక్ష్మం నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు ఆధ్వర్యంలో కోట నుంచి బయలుదేరి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుడా కార్యాలయం కు చేరుకుని, శుభ ముహుర్తాన భాధ్యతలు స్వీకరించారు.గౌరవ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం పార్లమెంటరీ ఇంచార్జ్ శ్రీ కిమిడి నాగార్జున, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రామ్ మల్లిక్ నాయుడు, పతివాడ నారాయణస్వామి గారి కుమారులు శ్రీ పతివాడ అప్పలనాయుడు, విజయనగరం కార్పొరేటర్ శ్రీ కర్రోతు నర్సింగరావు, బొబ్బిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ శ్రీ గిరడ అప్పలస్వామి, బొబ్బిలి నియోజకవర్గం బీజేపీ ఇం చార్జ్ శ్రీ మరిశర్ల రామారావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ బాబు పాలూరు, బొబ్బిలి పట్టణం, బొబ్బిలి మండలం, బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాల కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..అలాగే, బుడా పరిధి నాయకులే కాకుండా విజయనగరం, కురుపాం, పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల టీడీపీ నాయకులు కూడా పాల్గొన్నారు.

పట్టణ ప్రజలకు మెరుగైన మంచినీటిని సరఫరా చేయాలి

- ప్యానెల్ బోర్డులు, విద్యుత్ వైర్లు తక్షణమే మార్చాలి- జిల్లా పబ్లిక్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి

బొబ్బిలి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బొబ్బిలి పట్టణ ప్రజలకు మెరుగైన మంచినీటిని సరఫరా చేయాలని జిల్లా పబ్లిక్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. జ్యోతి తెలిపారు.ఈ మేరకు బుధవారం బోజరాజపురం ప్రధాన నీటి సరఫరా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన నీటి సరఫరా కేంద్రం వద్ద ప్రస్తుతం ఉన్న ప్యానెల్ బోర్డులను మరియు వైరింగ్ ను మార్చాలని, పైప్ లైన్లు లీకులను అరికట్టాలని మరియు క్లోరినేషన్ లెవెల్‌లను నిర్దేశిత పరిమాణాలలో మెయింటైన్ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్నటువంటి నీటి ప్రవాహాన్ని మరియు ఇన్ఫిల్టరేషన్ బావులను పరిశీలించి రానున్న రోజులలో నీటి సరఫరా మెరుగుపడుటకు అవసరమైన సలహాలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి. కిరణ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ వీ.వి.ఎస్.ఎన్. ఈశ్వర గుప్త మరియు వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలను తల్లి తండ్రులు ప్రోత్సహించ వద్దు

బొబ్బిలి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బాల్య వివాహాలను తల్లి తండ్రులు ప్రోత్సహించ వద్దు అని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి, సిడిపిఓ విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బాల్య వివాహాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం బాల్య రహిత ప్రతిజ్ఞ కార్యాలయం సిబ్బంది మరియు కెజిబివి స్కూల్లో చేయటమైనది. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ పి. రవికుమార్, సూప వైజర్ అరుణ ఇందిరమ్మకలని. రామన్నదోరవలస. ఐ టీ ఐ కొలనీ అంగన్వాడీ టీచర్స్ స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు పై రైతులకు అవగాహన

- పాల్గొన్న వ్యవసాయ శాఖ ఏడీ శ్యాం సుందర్

బొబ్బిలిరూరల్, నవంబర్ 27, మేజర్‌న్యూస్

మండలంలో కోమటిపల్లి, పిరిడి, రంగరాయపురం, పెంట, ఎం . బూర్జవలస గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగినది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్, సివిస్ డిటి రెడ్డి సాయి కృష్ణ మాట్లాడుతూ ఈ సీజన్లో ధాన్యము క్వింటాలకి 2,300 రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే తేమ శాతం 17% దాటకూడదని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతుకు అవసరమైన గోని సంచులు, కళాసికూలీ ట్రాన్స్పోర్ట్ అమౌంట్ రైతు ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా రైతులు విధిగా జిపిఎస్ ఉన్న వాహనాల్లో మాత్రమే మిల్లులకు ధాన్యం రవాణా చేసుకోవాలని అదే విధంగా రైతులు మిల్లు కు ధాన్యం తోలిన తరువాత ఎఫ్టీవో జనరేషన్ కోసం బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమములో పై గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పెద్దలు రైతు సోదరులు పాల్గొనడం జరిగినది. అదేవిధంగా వ్యవసాయ సహాయకులు కూడా పాల్గొనడం జరిగినది.

బాల్య వివాహాలు వద్దు చదువే ముద్దు :జూనియర్ సివిల్ జడ్జి

టెక్కలి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బాల్య వివాహాలు వద్దు చదువే ముద్దు అని జూనియర్ సివిల్ జడ్జి ఎస్. హెచ్. ఆర్ . తేజ చక్రవర్తి మల్ల తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి ఆదేశాలమేరకు "బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచారం" లో భాగంగా బుధవారం టెక్కలి మండలం లోని గోపీనాధపురం లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. అతను మాట్లాడుతూ 21 సంవత్సరాలు నిండని పురుషులు, 18 సంవత్సరాలు నిండని స్త్రీలు వివాహం చేసుకొంటే దానిని బాల్య వివాహంగా పరిగణిస్తారని.బాల్య వివాహాలు వల్ల పిల్లల యొక్క విద్య దెబ్బ తింటుందని.శిశు మరణాల రేటు పెరుగుతుందని, తక్కువ బరువున్న పిల్లలు పుట్టడం తదితర సమస్యలు వస్తాయని తెలియజేసారు.విద్యార్థినిలుచే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతి జ్ఞ చేయించారు.టెక్కలి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు డి.వి వివేకానంద, న్యాయవాది పి. ఆనందరావు, జూనియ ర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. ఈశ్వరమ్మ, టెక్కలి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కె.రాము,కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గున్నారు.

అంగన్వాడీ సమస్యలుపై ఎమ్మెల్యే కు వినతి

- ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్ళి పరిష్కరించాలని కోరిన అంగన్వాడీలు

కొత్తూరు, నవంబర్ 27, మేజర్‌న్యూస్

అంగన్వాడీ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కు అంగన్వాడీ యూనియన్ ప్రతినిధులు కె వి హేమలత, కె లక్ష్మీ తదితర సభ్యులు వినతి పత్రం అందజేశారు. పాతపట్నం నియోజకవర్గం యల్ యన్ పేట లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసిన సందర్భంగా రావిచంద్రి సెంటర్ వద్ద ఎమ్మెల్యే ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ప్రతినిధులు మాట్లాడుతూ కొత్తూరు ఐసిడియస్ప్రాజక్ట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీ లు నలుగురు అనారోగ్యం తో ఇటీవల మృతిచెందారని, ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం లేక అంగన్వాడీ కుటుంబాలు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నార ని,మరణించిన కుటుంబానికి మట్టిఖర్చులకు 20 వేల రూపాయలు వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.గతంలో చేసిన సమ్మె కాలంలో అంగన్వాడీ లకు ఇచ్చిన హామీలకు ప్రభుత్వం జిఓలు జారీ చేసేటట్లు కృషి చేయాలని కోరారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీల జీతాలుపెంపుదల చేయాలని వారు కోరారు.కొత్తూరు ఐసిడియస్ ప్రాజక్ట్ పరిదిలో మరణించిన అంగన్వాడీ కార్యకర్తల కుటుంబాలకు అందజేయాలని, అర్హులైన అంగన్వాడీ కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే టట్లు చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అంగన్వాడీ లకు తగిన న్యాయం జరిగేటట్లు కృషి చేస్తానని యూనియన్ ప్రతినిధులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సిఐటియు నేతలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను యూనియన్ ప్రతినిధులు కలిశారు. సుదీష్ణ, శుభాషిణి, నిర్మల తదితరులు ఉన్నారు.

తుఫాన్‌తో రైతులంతా అప్రమత్తంగా ఉండాలి

బాడంగి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

తుఫాన్ ప్రభావం మండలంలో ఉండే అవకాశం ఉన్నదని కావున పండిన పంటను సంరక్షించుకోవాలని దానికోసం రైతులంతా అప్రమత్తంగా ఉండాలని ఎం ఏ ఓ కే శిరీష అన్నారు బుధవారం ఆమె అచ్చయ్యపేట కోదూరు గ్రామాల్లో సందర్శించి ముఖ్యంగా ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు తుఫాన్ తో వర్షసూచన ఉంది కనుక కోతలు ఏమైనా ఉంటే వాయిదా వేసుకోవాలని ఒకవేళ కోత కోసినట్లయిత, కుప్పలు వేసుకోవాల్సిందిగా , నూర్పు చేసిన ధాన్యం ఏమైనా ఉంటే వెంటనే దగ్గర ఉన్న మిల్స్ ఆర్ ఎస్ కె ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ అనుసరించి త్వరగా పంపించాలని రైతులకు ఆమె అవగాహన కల్పించారు.

బాల్య వివాహాలు నేరం

బాడంగి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అని ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి, గౌరమ్మ, నాగమణి, లు అన్నారు బుధవారం ఐసిడిఎస్ పిఓ కే రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకుస్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ మరియు ఎన్ఎస్ఎస్‌టు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల్లో భాగంగాబాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా విద్యార్థులకు బాల్యవివాహాలు వలన బాలికల విద్యా రక్షణ ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే అని బాలికల కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాల్యవివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను అని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిం చారు.వారితోపాటు ఎన్ ఎస్ ఎస్ పి ఓ డి.సూర్యనారాయణ మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

తెర్లాం, నవంబరు 27, మేజర్‌న్యూస్

ఇటీవల నంద బలగ గ్రామానికి చెందిన వడ్డీ ఇందిర అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులు నిమిత్తం సి.ఎం. సహాయ నిధి నుంచి మంజూరైన రూ .50,000 లు చెక్కును ఎమ్మెల్యే బేబీ నాయన బుధవారం బాధితు రాలుకు అందజేసారు.ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కె. కె రంగారావు (బేబీ నాయన) గతం లో ఆయన దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన స్పందించి సి.ఎం. సహాయ నిధి కి కృషి చేశారు. అందుకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బేబీ నాయన కు కృతజ్ఞతలు అందజేశారు. ఆయనతో పాటు బొబ్బిలి బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నర్సుపల్లి వెంకట నాయుడు వెంకటేశ్వ రరావు గ్రామ సర్పంచ్ ఎంపిటిసికార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

జడ్పీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్సీ రఘురాజు

లక్కవరపుకోట, నవంబరు 27, మేజర్‌న్యూస్

మండలములోని ఎల్ కోట మండల కొట్యాడ గ్రామం లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు విద్యార్థులకి పలు సూచనలు చేసారు , మధ్యాహ్న భోజనం పని తీరు పై ఆరాతీసారు అనంతరం స్కూల్ అటెండన్స్ రిజిస్టర్లు తనిఖీ చేసారు.మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కొట్యాడ రాముడు , వసి వెంకటరావు,తిమిడి సతీష్,కోళ్ళ ఎర్రినాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

- ఎంపిడిఓ రవికుమార్

బొబ్బిలిరూరల్, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఎంపిడిఓ పి. రవికుమార్ బుధవారం ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాల తో ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఈవో ఆర్ డి అల్లు భాస్కరరావు,ఏఓ అప్పారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వంద రోజులు పని కల్పించాలి

బాడంగి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

ఉపాధి వేతనదారుల కుటుంబాల అందరికీ తప్పనిసరిగా వంద రోజులు పని కల్పించాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు.బుధవారం ఆయన ఆధ్వర్యంలోఉపాధి హామీ పథకంలో భాగంగా వారాంతపు సమీక్ష ఏపీఓ విజయలక్ష్మి, సి.సి, సాంకేతిక సహాయకులు క్షేత్రస్థాయి సహాయకులు తో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్మబలైజేషన్, ప్రతి జాబ్ కార్డు కి వంద రోజులు పని కనిపించే దిశగా చర్యలు తీసుకోవటం, అలాగే సగటు వేతనాన్ని చేసే పనికి తగ్గట్టుగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం, మరియు ఉన్నతి సర్వేని పూర్తిగా వెంటనే లీవ్ చేయడం తదితర అంశాలపై ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

ఉపాధి హామీ పథకం కూలీలకు వంద రోజులు పని కల్పించాలి

- సర్పంచ్ పద్మ సత్యనారాయణ

బొబ్బిలిరూరల్, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీ సచివాలయంలో బుధవారం ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు .ఈ గ్రామసభలో ఉపాధి కూలీలకు వంద రోజులు పని దినాలకు వేతనాన్ని కల్పించాలని సర్పంచ్ బొద్దల పద్మ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు, ఉపాధి హామీ జెఇ కళ్యాణ్ చక్రవర్తి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ శంకరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందరావు, మాజీ సర్పంచ్ బొద్దల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ప్రతినిధి కనిమెరక రమణమూర్తి, కనిమెరక సూర్యనారాయణ, సేంద్రీయ వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకరరావు పంచాయతీ కార్యదర్శి సింహాచలం, గ్రామ పెద్దలు మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు వద్దు..చదువే ముద్దు

- పాఠశాల విద్యార్థులు చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న హెచ్ ఎం జె సి రాజు

రామభద్రపురం, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బాల్యవివాహాలు సామాజిక దురాచారం అని అవిబాలికల విద్య,రక్షణ,ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమని వారి లక్ష్యాన్ని చేరుకొనే అవకాశాలను దూరం చేస్తున్నదని నాయుడువలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె సి రాజు అన్నారు. బుధవారం పాఠశాలలో బాల్యవివాహాలు..నష్టాలు..అరికట్టడం..అనే విషయంపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ను నిర్మిద్దాం అంటూ బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రయత్నం చేస్తామని, కుటుంభం, పరిసరాలు, సమాజంలో బాల్యవివాహాలు జరగకుండా అవగాహన కల్పిస్తామని బాలిక విద్య, భద్రత కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. నందిని , మాధవి దుర్గ ప్రసన్న, ప్రీతి, చరిష్మా బాలికలు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాసరావును కలిసిన మాజీ సైనిక సంఘం అధ్యక్షులు రేవళ్ళ

- మాజీ సైనికులు సమస్యలును మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి

బొబ్బిలి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బొబ్బిలి మాజీ సైనిక సంఘం అధ్యక్షులు రేవళ్ళ కిరణ్ కుమార్ బుధవారం బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణంలో బొబ్బిలిలో పరిశ్రమల శాఖ మంత్రి కె శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సైనికుల సమస్యలను ఆయనకు వివరించి పరిష్కరించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, మాజీ సైనికుడు చల్ల త్రివేది, వెంకట రావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

:ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, నవంబర్ 27, మేజర్‌న్యూస్

జిల్లాలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. నగరంలోని దేవాదాయశాఖ అసిస్టెంట్ కార్యాలయంలో అధికారులతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర పండగగా రథసప్తమికి త్వరలో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రానున్నాయన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 88 దేవాలయాలు ఉన్నాయని, వాటికి సంబంధించి భూముల వివరాలు సమగ్రంగా తెలియజేయాలని సిబ్బందికి ఆదేశించారు. కొన్ని దేవాలయాల్లో సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ప్రాముఖ్యత ఉన్న ఆలయాలకు ఫెస్టివల్ చేస్తామన్నారు. దేవాలయాలకు సంబంధించిన భూములు ఆక్రమణలకు గురైతే వాటిని చట్టరీత్యా స్వాధీనం చేసుకుంటామన్నారు. అరసవల్లి దేవాలయంలో ప్రసాదస్కీమ్ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సూచించామని, ఆయన సుముఖత వ్యక్తం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. శ్రీకూర్మం, అరసవల్లి పుష్కరిణిలు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామన్నారు. సమావేశంలో అరసవల్లి, శ్రీకూర్మం, ఉమారుద్రకోటేశ్వరాలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు నిర్మూలించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం

- శాసనసభ్యులు గొండు శంకర్

శ్రీకాకుళం నవంబర్ 27, మేజర్‌న్యూస్

బాల్యవివాహాలను నిర్మూలించడంలో స్వయం సహాయ సంఘాలు, ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలో బాల్యవివాహాల నిర్మూలనపై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధకం చట్టం 2006 ప్రకారం అమ్మాయి వయస్సు 18ఏళ్లు, అబ్బాయి వయస్సు 21 ఏళ్లు విధిగా ఉండాలని, నిర్దేశిత వయస్సు లోపు పెళ్లి చేస్తే చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్యవివాహాలను ఎవరు ప్రోత్సహించినా, పెళ్లి చేసినా లక్ష రూపాయలు జరిమానా, మూడేళ్లు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు వల్ల మహిళ ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందని, ఆర్థిక, సామాజిక అనర్థాలతో పాటు అనారోగ్యాంగా పిల్లలు కలగడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా మహిళా సంరక్షణ కార్యదర్శికు లేదా పిల్లల సహాయ వాణి టోల్ ఫ్రీ నెంబర్ 1098 తెలియజేయాలని కోరారు. స్వయం సహా యక సంఘ సభ్యులు పిల్లలకు బాల్యవివా హాలు జరగకుండా ఉండాలని %-% ఇది మన అందరం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది సహాయక సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

మురుగుకాలువ ప్రవాహం సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు

:ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, నవంబర్ 27, మేజర్‌న్యూస్

శ్రీకాకుళం నగరంలో చిన్న చినుకుపడితే ప్రధాన కూడళ్లలో నీరు నిల్వ ఉండిపోయే పరిస్థితులు ప్రతిరోజూ పౌరులు ఎదుర్కొంటున్నారు. వీటికి శాశ్వత పరిష్కారంగా ప్రధాన జంక్షన్ల వద్ద ఉన్న మురుగుకాలువ ప్రవాహం సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలను ఎమ్మెల్యే గొండు శంకర్ యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు. ఈ క్రమంలో నగరంలోని డేఅండ్ నైట్ జంక్షన్ వద్ద ప్రధాన కాలువ నుంచి మురుగునీరు ఆటంకం లేకుండా వెళ్లేందుకు చేపడుతున్న పనులను దగ్గరుండి ఆయన బుధవారం పర్యవేక్షించారు. శ్రీకాకుళం నగరంలో ఎక్కడా నీరు నిల్వా ఉండకుండా కాలువల ద్వారా సాఫీగా ప్రవహించే వ్యవస్థలను చక్కదిద్దే ప్రయత్నం నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రధాన జంక్షన్ల వద్ద కాలువలపై బరువైన పలకలు స్థానంలో కవర్ స్లాబులు ఏర్పాటుకు సూచనలు చేశారు. దీనివల్ల మురుగునీటి ప్రవాహానికి ఆటంకం కలిగితే సులువుగా వాటిని తొలగించేందుకు అవకాశం ఉంటుందన్నారు. గత పాలకులు ప్రజల వసతులు కల్పించేందుకు చిన్న ప్రయత్నం కూడా చేయకపోవడంతో ఎక్కడికక్కడ సమస్యలు తిష్టవేశాయని ఎమ్మెల్యే అన్నారు. వాటన్నింటినీ పరిష్కరించేందుకు తాము చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలు గుర్తించాలని గొండు శంకర్ కోరారు.

విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి

– ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 27, మేజర్న్యూస్

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషకరమని ఎల్విన్ పేట సిఐ బి.హరి అన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. రక్తదానం చేసే విద్యార్థులు తోటి విద్యార్థులకు, యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆపదలో ఉన్నవారికి విద్యార్థులు దానం చేసిన రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీవరం మాట్లాడుతూ, రక్తదాన శిబిరంలో విద్యార్థినిలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు దానం చేసిన రక్తం ఆపదలో ఉన్న నలుగురికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అన్ని దానాల కెల్లా అన్నదానం తర్వాత రక్తదానమే ప్రధానమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సారథి ఒకేషనల్ కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు రక్తదానం చేశారు. గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి తుంబలి వినోద్ కుమార్ 24 వ సారి రక్తదానం చేశారు. సాయి యూత్ సభ్యుడు ఆమిటి సురేష్ కుమార్ 13వ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రగిరి వైద్యులు రౌతు రవికుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు జి.హరిప్రసాద్, ఎస్ఐ శివప్రసాద్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన శంబర అభివృద్ధి పనులు

- రోడ్డు వెడల్పు పేరుతో ఇల్లు తొలగించేందుకు యత్నాలు- రోడ్డు వైండింగ్ నిరాకరిస్తున్న ప్రధాన వీధి ప్రజలు- కాల్వ ఆటు , ఇటు మీటరు చెప్పున్న ఇవ్వాలని పంచాయతీ తరపున విజ్ఞప్తి- అందుకు ససేమిరా అంటున్న నివాస గృహస్తులు

మక్కువ, నవంబర్ 27, మేజర్న్యూస్

ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతగాంచిన శ్రీ పోలమాంబ అమ్మవారు కొలువైన శంబర గ్రామంలో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. అక్టోబర్ 30వ తేదీన గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదగా శంకుస్థాపన పనులు జరిపించుకున్న మరుచట రోజు నుంచే గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గ పరిధిలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్న శంబర గ్రామానికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి రెండు కోట్ల 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి గ్రామం పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించేందుకు అడుగులు వేసిన మంత్రివర్యులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వనం గుడి వద్ద రింగు రోడ్డు పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయి. వనం గుడి వద్ద చేపట్టిన అభివృద్ధి పనులతో శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయానికి కొత్త రూపు సంతరించింది. అమ్మ వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ సూచనలు మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నిరంతరం ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో , నాణ్యతలో రాజీ పడకుండా పనులు ముందుకు దూసుకుపోతున్నాయి. ఇక చదురు గుడి వెనుక గల యాత్ర స్థలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు శంబర గ్రామానికే వన్నె తెచ్చి పెడుతున్నాయి. గోముఖీ నది తీరం ఆనుకొని ఉన్న యాత్ర స్థలం వైపు రాతికట్టు నిర్మాణం పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయి. యాత్ర స్థలాన్ని రెండు భాగాలుగా చేస్తున్నారు. పై భాగం జాతర సమయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు సౌకర్యంతో కూడిన క్యూలైన్లు ఏర్పాటు చేసేందుకు అనుగుణంగా పనులు చేపడుతున్నారు. ఇక దిగువ భాగము అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు విశ్రాంతి తీసుకునే విధంగా సౌకర్యాలు కల్పించనున్నారు. అంతేకాకుండా గతంలో జాతర సమయంలో భక్తులు గ్రామం నడిబొడ్డుకుండా రాకపోకలు సాగించేవారు. ఇప్పుడు ఆ బెడద లేకుండా అమ్మవారిని దర్శించుకునే భక్తులు గ్రామంలోకి క్యూ లైన్ ద్వారా వెళ్లకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇంతవరకు డాక్టర్ వైయస్సార్ విగ్రహం వద్ద నుండి అమ్మవారి చదురుడు వరకు రాకపోక నిషేధించి పూర్తిగా బ్లాక్ చేసేవారు. ఇప్పుడు ఆ విధమైన సమస్య లేకుండా ఆ ప్రాంత గృహ నివాస ప్రజలకు ఏ విధమైన ఆటంకం కలిగించకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా అమ్మ వారిని దర్శించుకునే భక్తులు మళ్లీ చదువు గుడిలోనే కుడి భాగము నుండి బయటకు మరల యాత్ర ప్రవేశిస్తారు. దీనివలన గ్రామములో రద్దీ పూర్తిగా తగ్గిపోతుంది. ఇదిలా ఉండగా ప్రధాన రహదారి సిసి రోడ్ నిర్మాణం కొరకు 50 లక్షల రూపాయలను మంత్రివర్యులు మంజూరు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పనులు చేపట్టే పనిలో భాగంగా ప్రధాన రహదారి ఇరువైపుల ఉన్న వివాహ గృహస్తులు నుండి ప్రస్తుతం ఉన్న కాల్వకు ఇరువైపుల మీటరు చొప్పున ఇవ్వాలని గ్రామ పంచాయతీ తరపున విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ విధంగా రోడ్డు నిర్మాణం చేపడితే విశాలంగా రోడ్డు రూపొందుతుందని వారి ఆలోచన. అయితే ఆ విధంగా మీటరు చొప్పున గృహ నివాసాల ప్రజలు విడిచి పెడితే ఆదిలో ఉన్న లక్కోజు అమ్మడమ్మ అనే వ్యక్తి శ్లాబీలకు నష్టం జరుగుతుంది. ఈ విధంగా రోడ్డు నిర్మాణం చేపడితే ఆ ప్రాంత నివాస గృహదారులు కొంతమంది తాగు నీటి కోసం ఏర్పాటు చేసుకున్న బోర్లను, మెట్లను కోల్పోవలసి వస్తుంది. దీంతో ఆ ప్రాంత నివాస గృహస్తులు కొంతమంది నిరాకరిస్తున్నారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి వెళ్లినట్టు తెలిసింది. దీంతో ఆమె స్పందించి ఎస్టిమేషన్ ప్రాప్తి మేరకు నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులకు తెలిపినట్టు తెలిసింది.

గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

– గిరిజన విద్యార్థి, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు డిమాండ్

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 27, మేజర్న్యూస్

పార్వతిపురం మన్యం జిల్లా ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలలో గత 15 సంవత్సరాలగా పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఇంతవరకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన అభ్యుదయ సంఘాల నాయకులు డోనీ సురేష్, పల్లా సురేష్, ఆరిక చంద్రశేఖర్ లు డిమాండ్ చేశారు. ఇటీవల మెగా ఉపాధ్యాయ డియస్సీ లో భాగంగా గురుకుల పాఠశాల సిబ్బంది స్థానాల్లో డీఎస్సీలో ఆ ఉద్యోగ స్థానాలను కలుపుతామని ప్రకటన చేసి ఉన్నారని, కనుక ఆ ఉపాధ్యాయుల నోటిఫికేషన్ మినహాయించి ఔట్సోర్సింగ్ నుండి కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే 2022 పిఆర్సీ ప్రకారం సమానం పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. అలాగే ఈ మధ్యకాలంలో ఉపాధ్యాయులు దీక్షలు చేస్తున్న ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదనీ, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన విద్య లేదని, కనుక ప్రభుత్వ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి స్పందించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బాల్య వివాహ రహిత సమాజం కావాలి

– భద్రగిరి ఐసిడిఎస్ సిడిపిఓ సుశీల దేవి

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 27, మేజర్న్యూస్

భాల్య వివాహ రహిత సమాజమే ముఖ్య ఉద్దేశంగా ఉండాలని దీనికి పౌరులు అందరూ కట్టుబడి ఉండాలని భద్ర గిరి ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్. సుశీల దేవి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యం ఆవరణ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ, బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితులోనూ ఎవరు కూడా ప్రోత్సహించకూడదని, ఇది చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రాన్ని అందరూ సమిష్టిగా సృష్టించుకోవాలని అన్నారు. అనంతరం బాల్య వివాహ రహిత రాష్ట్ర ఏర్పాటు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలను చేయడం మూలంగా బాలికలు ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. వీటిని ఎవరు ప్రోత్సహించకూడదని, ముఖ్యంగా బాలికల తల్లిదండ్రుల అవగాహన కల్పించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. బాలిక విద్యను ప్రోత్సహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొని మాట్లాడుతూ, బాలికల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, బాలిక విద్యను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీదేవి, ఈశ్వరమ్మ, రేవతి, దౌలత్ వున్నీసా, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను రూపుమాపాలి

– జూనియర్ సివిల్ జడ్జి బీఎంఆర్. ప్రసన్నలత

కోటబొమ్మాళి, నవంబరు 27, మేజర్న్యూస్

బాల వివాహాలను రూపుమాపాలని, దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు, స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బీఎంఆర్. ప్రసన్నలత అన్నారు.బుధవారం ఆమె స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో కోర్టు సిబ్బంది, న్యాయవాధులతో బాల్య వివాహాల నిర్మూళనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమని, ఈ సాంఘిక దురాచారాన్ని రూపుమాపడం మన అందరి బాధ్యతయని ఆమె తెలిపారు. అడపిల్లలకు డిగ్రి వరకు చదివించాలని అమె సూచించారు. అలాగే డిసెంబర్ 12వ తేదీన జరగనున్న జాతీయ లోక్ ఆదాలత్‌ను న్యాయవాదులు, పోలీస్‌లు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అమె సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది జలుమూరు, సంతబొమ్మాళి, కోటబొమ్మాళిపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారులను కాపాడిన అధికారులను అభినందించిన అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, నవంబరు 27, మేజర్న్యూస్

తిరుపతికి 35 కిలోమీటర్ల దూరంలో కృష్ణ పట్నం పోర్టుకు సమీపంలో సముద్రంలో నిలిచిపోయిన మత్స్యకారుల బోటును సురక్షితంగా వెనక్కు తీసుకువచ్చిన అధికారులకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు తెలియజేశారు. బుధవారం ఉదయం నుండి యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు ఫలించి బోటులో చిక్కుకున్న 9 మంది మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకునేందుకు కృషి చేసిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి. సిసోడియా, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, కృష్ణపట్నం మెరైన్ హెడ్ కెప్టెన్ రజత్, ఇతర అధికారులు, సిబ్బందికి మత్స్యకారుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

దారి దోపిడి చేసిన నకిలీ పోలీసు

కోటబొమ్మాళి, నవంబరు 27, మేజర్న్యూస్

మండలం కన్నేవలస గ్రామ సమీపంలో వంశధార వంతెన వద్ద బుధవారం సాయంత్రం పోలీస్‌నని చెప్పి ఇద్దరివద్ద గుర్తు తెలియని వ్యక్తి దారిదోపిడి పాల్పడ్డాడు. మొదటిగా ట్రెడరు పంచరు కావడంతో పంచరు వేసుకొనేందుకు రాంగ్‌రూట్‌లో వెలుతుండగా టాక్టర్‌ను ఆపీ ఫైన్ కట్టాలని టాక్టర్ డ్రైవర్ ధర్మాన అచ్యుతరావు వద్ద డిమాండ్ చేయటంతో తన వద్ద ఏమిలేదని జేబులో రూ. 100లు మాత్రమే ఉందని నకిలీ పోలీస్‌కు ఇచ్చి అక్కడనుంచి తప్పించుకున్నాడు. అలాగే కన్నేవలస రోడ్డులో సైకిల్‌పై వెలుతున్న గ్రామానికి చెందిన రైతు పాగోటి కోదండరావును ఆపీ నీ జోబులో ఉన్న పర్సును తీపి ఇమ్మని చెప్పగా పోలీస్‌ఏ కథా పరిశీలించి ఇస్తాడని అనుకొని పర్సును చూపించగా వరిచేను కోసిన కూలీలుకోసం తీసుకు వెలుతున్న రూ.10వేలు నగదును పర్సులోనుంచి తీసుకొని, ఖాళీ పర్సును కోదండరావు చేతిలో పెట్టి అక్కడనుంచి తన స్యూటీలో వెళ్లిపోయాడు. పోలీస్ అని చెప్పి తన పర్సును చేతిలో పెడితే నమ్మించి గొంతు కోశాడని కోదండరావు లబోదిబోమంటున్నాడు.ఈ విషయంపై కోదండరావు, టాక్టర్ డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కిషోర్ వికాసంపై అవగాహన సదస్సు

సారవకోట, నవంబరు 27, మేజర్న్యూస్

మండల సమావేశం భవనములో బుధవారం అంగన్వాడి సిబ్బందితో కిషోర్ వికాసం పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు చదువు మానేసిన బడి పిల్లలు గాని తిరిగి చదువుకొనుటకు వారికి కొన్ని రకాల శిక్షణలో పొందుటకు అలాగే విద్యార్థులు కొన్ని రకాల శిక్షణలో పొందుటకు మరియు దీని యొక్క ప్రాముఖ్యత తెలుసుకొనుటకుఅవగాహన కల్పించారు.అంగన్వాడి పిఓ కంచి కామాక్షి ఎండిఓ మోహన్ కుమార్ తహసిల్దార్ విజయలక్ష్మి ఎంఈఓ ఎం వెంకటరమణ వైద్యులు దేవిక సౌమ్య అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

కొత్తూరు, నవంబర్ 27, మేజర్న్యూస్

పాతపట్నం నియోజకవర్గంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ను వరుసగా యల్ యన్ పేట, హిరమండలం, కొత్తూరు మండలాల్లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభించారు.యల్ యన్ పేట మండలం రవిచంద్రి, హిరమండలం, కొత్తూరు మండలం మెట్టూరు గ్రామాల్లో లాంచానంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ధాన్యం కు మద్దత్తు ధర లభించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. కొనుగోలు కేంద్రాల లో, తేమ గుర్తించే యంత్రం, తూకవయంత్రాలను పరిశీలించారు.రైతుల వద్దనుంచి కొనుగోలు చేసిన 48గంటలలో రైతుల ఏకౌంట్లలలో సొమ్ము జమ చేయడం జరుగుతుందని వెల్లడించారు.అయ్యప్ప స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.కార్యక్రమంలో వ్యవసాయాది కారులతో సహా మండల పరిషత్ వైస్ చైర్మన్ లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరక్టర్ పొత్తర కొండ మోహనరావు, మాజీ వైస్ చైర్మన్ సీనియర్ నేత ఆగతముడి బైరాగినాయుడు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు, మాతల గాంధీ, ఆగతముడి అరుణ్ కుమార్, ఆగతముడి మాధవరావు, పెద్దిన అమర్నాద్, కోయిలాపు సంజీవరావు ,అదపాక శంకరరావు, బర్రె గోవిందరావు, అరుబోలు దశరద రావు తదితరులు పాసల్గొన్నారు.

18 సం.లు నిండిన వారిని ఓటర్లుగా చేర్పించండి

పాలకొండ, నవంబర్ 27, మేజర్న్యూస్

18సం.లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా చేర్పించాలని తహసీల్దార్ పి.బాలమురళీకృష్ణ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాల న్నారు. ఫారం-6 తమ అందించాలన్నారు. ప్రూసపెటర్ ఓటర్లను కూడా గుర్తించాలన్నారు. స్పెషల్ క్యాంపు రోజుల్లో కళాశాలలో ప్రత్యేకించి ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా టీచర్,గ్రాడ్యూట్ ఎమ్మెల్సీ ఓటర్లు ఈనెల 23న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగిందని, 253 ఓటర్లు నమోదు అయ్యాయన్నారు. అర్హత ఉంటే వచ్చేనెల 9వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈయనతో పాటు డీటీ సన్యాసిరావు ఉన్నారు.

ఏరియా ఆసుపత్రిలో మలేరియా డెంగ్యూ రక్త పరీక్షలు తప్పనిసరి

పాలకొండ, నవంబర్ 27, మేజర్న్యూస్

ఏరియా ఆసుపత్రిలో ప్రతీ జ్వర పీడితుడికి మలేరియా డెంగ్యూ వంటి అత్యవసర రక్త పరీక్షలు తప్పనిసరి అని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు బుధవారం పాలకొండ లో గల ప్రాంతీయ ఆసుపత్రి ల్యాబ్ ను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ సుబ్రహ్మణ్యం తో చర్చించారు.మలేరియా డెంగ్యూ పరీక్ష కిట్లను ఎప్పటికప్పుడు జిల్లా నుండి సరిపడినన్ని తెప్పించుకోవాలని సూచించారు. ల్యాబ్ రికార్డులను ప్రతీ రోజు అప్డేట్ చేసుకోవాలన్నారు.ల్యాబ్ టెక్నీషియన్ దమయంతి తదితరులు పాల్గొన్నారు.

సూర్యపీఠంలో ఏకాదశి అయ్యప్ప ఇష్టి దీపాలంకరణ సేవ

- వేమకోటి నరహర శాస్త్రి..

పార్వతీపురం, నవంబర్ 26, మేజర్న్యూస్

స్థానిక శ్రీ సూర్యపీఠంలో వేంచేసియున్న శ్రీహరి హరపుత్ర అయ్యప్పస్వామి ప్రీతికరంగా శరణుకోటి స్థూపం వద్ద అశేష శేముషీ నిధి బ్రహ్మశ్రీవేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో అయ్యప్పఇష్టి సహస్రకమలార్చన కలువపూలతోను సహస్ర నామార్చనలు బుధవారం అయ్యప్ప దీక్ష భక్తులు సమక్షంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. అనంతరం సకల దేవతా మంత్ర హెూమాలు చేశారు. ఈ కార్యక్రమంలో 'మాలాధారణ లో ఉన్న శ్రీసూర్య పీఠం అయ్యప్ప సన్నిధాన స్వాములంతా పాల్గొన్నారు. వేమకోటి వివేకానంద శర్మ టి. రామకృష్ణశర్మలు వైదిక సహకారం అందించారు. అనంతరం దశవిధ హారతులు స్వామికి సమర్పించారు. ప్రతి ఏటా జరిగే ఈ భక్తి మహెూత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

బాల్య వివాహాల రహిత జిల్లా యే లక్ష్యం

పార్వతీపురం, నవంబర్ 26, మేజర్న్యూస్

బాల్య వివాహాల రహిత జిల్లా లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో క్యాండిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, అప్ హెూల్డ్ సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 నాటికి పార్వతిపురం మన్యం జిల్లా బాల్యవివాహాల రహిత జిల్లాగా రూపాంతరం చెందుటకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. చిన్నారులకు బాల్యివాహాలు చేయకుండా తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. చిన్నారులకు ముఖ్యంగా బాలికలకు విద్యా ఉద్యోగ పరమైన అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కేజీబీవీలు, మహిళా కళాశాలలు ఉన్నాయని, ఉద్యోగంలో రిజర్వేషన్లు ఉన్నాయని, రాజకీయాల్లో సైతం రిజర్వేషన్లు ఉన్నాయని ఆయన అన్నారు. బాల్యవివాలు చేయడం వలన చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు త్వరగా వస్తాయని తద్వారా సమాజం ఆరోగ్యవంతం కాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని ఆలోచించాలని సూచించారు. బాల్య వివాహాలు నేరమని అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొనేందుకు చట్టాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రభుత్వం కల్పించిన అన్ని అవకాశాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉన్నత విద్య,ఉన్నత ఉద్యోగాలు లక్ష్యం కావాలని ఆయన హితవు పలికారు. ఈ సందర్భంగా పార్వతీపురం మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులంకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఎం పల్లవి బృందం బాల్య వివాహాలు, 1098 హెల్ప్ లైన్ పై నిర్వహించిన లఘు నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ టి నాయుడు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎం రాణి, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఓ ప్రభాకర రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యమ్ నాయుడు పోలీస్ శాఖ తరపున స్పెషల్ బ్రాంచ ఎస్సై, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మరో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

– గత కొంతకాలంగా ఇంటి వద్దనే ఉంటూ కేజీహెచ్‌లో మృతి

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 27, మేజర్న్యూస్

మండలంలో గిరిజన విద్యార్థుల మరణాలు జరుగుతూనే ఉన్నాయి. మండలంలోని దొరజమ్మ ఆశ్రమ పాఠశాలకు చెందిన మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి కొండగొర్రి దినేష్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విద్యార్థి స్వగ్రహం జియమ్మ వలస మండలం, పల్లపు సిరిపి గ్రామం. విద్యార్థి దొరజమ్మ పాఠశాలలో చదవడానికి ఇష్టం లేకపోవడంతో, అనారోగ్య కారణాల రిత్యా తల్లిదండ్రులు కొన్ని రోజుల క్రితం ఇంటికి తీసుకువెళ్లారు. ఈ మేరకు దినేష్ గత కొద్దిరోజులుగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇంటి వద్దనే ఉంటూ అనారోగ్యం తో బాధపడుతున్న దినేష్ ను వైద్యం కోసం విశాఖపట్నం తీసుకువెళ్లారు. వైద్యం పొందుతూ విశాఖలో మృతి చెందాడు. తమ బిడ్డను ఊరిలో ఉన్న పాఠశాలలో జాయినింగ్ చేస్తామని అనుకున్నామని, ఇంతలోనే మృత్యువాత పడ్డాడని తల్లిదండ్రులు విలపించారు. విద్యార్థి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు విశాఖపట్నం కేజీహెచ్ లో అంబులెన్స్ దొరకలేదని, స్కూల్ సిబ్బందికి ఫోన్ చేసి తల్లిదండ్రులు చెప్పడంతో విద్యార్థి మృతి చెందినట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా విద్యార్థి స్కూల్ కి రావడం మానేసాడని, ఊరి లోనే ఇంటి వద్దనే ఉంటున్నాడని సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తలు లేకపోవడమే విద్యార్థులు మరణాలకు కారణమని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్షులు పాలక రంజిత్ కుమార్ అన్నారు.

తెప్పోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు

నరసన్నపేట, నవంబర్ 27, మేజర్న్యూస్

నరసన్నపేట పట్టణంలో శ్రీఉమా మహేశ్వర రామాలయం అర్చకులుచే ఘనంగా నిర్వహించిన తెప్పోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. గడ్డెయ్య పుష్కరిని వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించిన తెప్పోత్సవం కార్యక్రమంలో స్వామి వారికీ దర్శించుకొని ప్రతేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, కూటమి ముఖ్య నాయకులు. పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకుని శివనగర్ కాలనీ చెందిన భక్తులు భారీ అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వేలాదిమందికి అన్న ప్రసాద

48 గంటలలో రైతుల ఖాతాలకు సొమ్ములు జమ

- ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

మెలియాపుట్టి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెలియాపుట్టి మండలం మర్రిపాడు సి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. రైతులు దళారులు బారిన పడకుండా పంటకు గిట్టుబాటు అయ్యేందుకు కొనుగోలు కేంద్రాలకు విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై గ్రామాల్లోని రైతులకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అధికారులకు తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు సొమ్ములు అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు చెల్లించవలసిన బకాయిలను ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధాన్యం సొమ్ములను నేరుగా రైతులు ఖాతాల్లోకి జమ చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నచ్చిన మిల్లర్లకు పంటను విక్రయించే వెసులుబాటు కల్పించినట్లు తెలియజేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులు వద్ద నుండి ధాన్య కొనుగోలు చేసి 48 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాలకు సొమ్మును జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుబంధు పథకాన్ని త్వరలోనే అమలు చేసేందుకు తగిన చర్యలు చేపడుతుందన్నారు. రైతుల కళ్ళలో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి , ఏడి. ఎల్ మధు, రాష్ట్ర గౌడ్ సంఘం డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీలు, సలాన మోహనరావు, బైరంసింగి లక్ష్మీనారాయణ, బిజెపి ఇంచార్జ్ సలాన శరత్ కుమార్, ఎంపీడీవో పి .నరసింహ ప్రసాద్, ఏవో. ఎస్ దానకర్ణుడు, డీటీ ప్రసాదరావు, బి . రాము,రవ్వల గణపతి రావు, ఎరుసు శ్రీనివాస్ రెడ్డి,మజ్జి పోలి నాయుడు, శ్రీను, కే పైడిరాజు, బసవ పరమేశ్వర రెడ్డి,పలువురు అధికారులు,కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రమణమూర్తి

నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలును చేపడుతుందని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ చొరవతో రైతుల నుండి ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారని, రైతు నుండి ధాన్యం సేకరించిన 48 గంటల్లో నగదు జమ అవుతుందని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. పోలాకి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైతులు ధాన్యం అమ్మకములోఅనేక ఇబ్బందులు గురయ్యారని, కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టడం జరిగిందని పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతు కలలో సంతోషం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రమణ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,తహశీల్దార్, ఎంపిడిఓ, కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు ,మాజీ ఎంపిపి తమ్మినేని భూషణరావు , మాజీ జడ్పీటిసి గొండు రామన్న,మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు ,సూరపు నారాయణ దాసు, మాజీ సర్పంచ్ లుకలాపు రాంబాబు ,కోపరేటివ్ సొసైటీ సిబ్బంది మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులతో కలసి హాస్టల్ విద్యార్థులు ధర్నా

- సక్రమంగా రాని యస్ సి హాస్టల్ వార్డెన్- భోజనాలు లేక విద్యార్థులు అవస్థలు.

కొత్తూరు, నవంబర్ 27, మేజర్‌న్యూస్

కొత్తూరు మండలంలో గల కురిగాం యస్ సి బాలూరు వసతి గృహం వార్డెన్ తీరుపై హాస్టల్ ఎదుట దేశం నేత సీపాన విక్రమ్ ఆధ్వర్యంలో విద్యార్థులు , మరియు తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. 54మంది పిల్లలు హాస్టల్‌లో ఉండగా కేవలం ఎనిమిది మందికే రాత్రులలో భోజనం పెడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం స్కూల్ లో మధ్యాహ్నభోజనం పెడు తున్నారని అన్నారు. హాస్టల్‌లో సక్రమంగా భోజనం పెట్టక పోవడం వల్ల కురిగాం పరిసర ప్రాంతాలకు చెందిన విధ్యార్థులు తమ ఇండ్లకు వెళ్లిపోతున్నారని ఆందోళన కారులు తెలియజేశారు. కేవలం ఎనిమిది మందికే భోజనం పెడుతున్నారని , హాస్టల్ లో సిబ్బంది ఉండక పోవడం చేత ఉన్నత పాఠశాలలో విధ్యార్థులు పడుకొంటున్నట్లు వెల్లడించారు. వార్డెన్‌కు గ్రామస్తులు నిలదీసి ప్రశ్నిస్తే, నేను చనిపోయి, నచావుకు మీరే బాధ్యులని లెటర్ రాసి చనిపోతానని వార్డెన్ బెదిరిస్తున్నాడని సీపాన విక్రమ్ వెల్లడించారు. విషయం తెలుకొన్న ఏ యస్ డబ్ల్యూ ఓ టి సూర్య ప్రభ హాస్టల్ ను సందర్శించి పరిస్థితులు తెలుసు కున్నారు. హాస్టల్ నిర్వహణ సక్రమంగా లేదని, భోజనాలు సరిగ్గా పెట్టడం లేదని గ్రామస్తులుతో సహా విద్యార్థులు తల్లిదండ్రులు ఏ యస్ డబ్ల్యూ టి సూర్య ప్రభకు పిర్యాదు చేశారు.అసమయంలో వార్డెన్ హాజరులో లేరు ఏ యస్ డబ్ల్యూ ఓ సాయంత్రం వరకు వేచి ఉండడం తో విషయం తెలుసుకొన్న వార్డెన్ హాస్టల్ కు చేరుకొన్నారు. హాస్టల్ పరిస్థితి, రికార్డులు ష్టాకు తనికీ చేశారు. అంత ముందు మండల పరిషత్ ఇ ఓ పి ఆర్ డి వసంత కుమారి హాస్టల్ సందర్శించారు. ఆసమయం లో వార్డెన్ హాజరు లేకపోవడం తో ఆమెకు గ్రామస్తులు వ్రాత పూర్వకంగా పిర్యాదు చేశారు. ఆందోళనలో గ్రామస్తులు సీపాన విక్రమ్, సర్పంచ్ సీపాన అశోక్ అంపిలి లవరాజు, సాయిరాజ్, శ్రీనివాసరావు, ముళ్ల సంజీవ్, లోకేష్ , అప్పలనాయుడు గ్రామస్తులు ఉన్నారు.

పలువురిని పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

పోలాకి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

పోలాకి మండలం మబగాం గ్రామం లో కింతాడ వజ్రం కుటుంబాన్ని, పోలాకి మండలం DL పురంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలైన పేట జగదీష్ ని ,అలాగే పోలాకి మండలం రెహమాన్ పురంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలైన మెట్ట ధనుంజయ్ సతీమణి మెట్ట మౌనిక ని పరామర్శించిన యువ నాయకులు, పోలాకి జడ్పీట సీ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య అలాగే ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కనితి కృష్ణరావు, రావాడ అప్పన్నరాజు, సర్పంచ్ బైరి వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీలు రోనంకి రామారావు మరియు చింతు సింహాచలం ,వార్డు సభ్యులు సవర సుధాకర్ అలాగే పంచాయతీ నాయకులు గురువు బాలకృష్ణ, చింతాడ బీమరావు, డోల సాయి కుమార్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు ఉచిత ఆల్ ఇన్ వన్ మెటీరియల్

- జుత్తు జగ్గన్న మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ.



నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్

నరసన్నపేట పోలాకి జలుమూరు సారవకోట మండలాల 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్స్ అందజేసిన జుత్తు జక్కన్న మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ విశాఖపట్నం. జుత్తు సింహాచలం ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావుకు బుధవారం అందజేశారు. నాలుగు మండలాల్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ ద్వారా మంచి మార్కులు పొందేందుకు అవకాశం కలిగిందని, విద్యార్థులందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారివిజ్ఞప్తి చేశారు. సుమారు 8 లక్షల రూపాయలు స్టడీ మెటీరియల్ను జిల్లాలో 20 మండలాల్లో పంపిణీ చేసినట్లు జుత్తు జగ్గన్న మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలియజేశారు.

సి.యం. రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బగ్గు

నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్

క్యాన్సర్ బారినపడిన శస్త్ర చికిత్స చేయించుకున్న జలుమూరు మండలం, జలుమూరు గ్రామానికి చెందిన ముద్దు సూరమ్మ గారికి 2,20,017/- (రెండు లక్షల ఇరవై వేల పదిహేడు) రూపాయలు సి.యం.రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈ కార్యక్రమంలో పోలాకి మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , బగ్గు అప్పారావు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునుకోటి దాబాబు , సర్పంచ్ పంచిరెడ్డి రామచంద్రరావు, మునికోటి గంగాధర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

900 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

మెలియాపుట్టి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

మండలంలోని మారుమూల గిరిజన గ్రామం రింపిలో బుధవా రం ఎక్సైజ్ అధికారులు ముమ్మర దాడులు నిర్వహించారు.శ్రీకాకుళం జిల్లా అధి కారి సీహెచ్. తిరుపతినాయుడు ఆదేశాల మేరకు టెక్కలి ఎక్సైజ్ సీఐ మీరా సాహె బ్ ఆధ్వర్యం లో సిబ్బంది దాడులు నిర్వహించగా 900 లీటర్ల పులిసిన బెల్లం ఊట తో పాటు 10 లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ పీ.సత్యనారాయణ,జీ.గురుమూర్తి, సిబ్బంది ఉన్నారు.

కోర్టుకు హాజరైన కలమట తండ్రి తనయుడు

కొత్తూరు, నవంబర్ 27, మేజర్‌న్యూస్

వైసీపీ ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకట రమణ, ఆయన కుమారుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి కలమట సాగర్ పై పెట్టిన కేసులో ఇద్దరు బుధవారం కొత్తూరు కోర్టు కు హాజరయ్యారు. వైసీపీ హయాంలో సచివాలయంకు వైసీపీ రంగులు వేస్తున్నారని కలమట వెంకటరమణ, ఆయన కుమారుడు సాగర్ తో కలసి తెలుగుదేశం పార్టీశ్రేణులు ఆందోళన చేపట్టి సి యం డౌన్ డౌన్ అన్నారన్న అభియోగం పై 19మంది పై కేసు నమోదు చేసిన కేసులో బుధవారం కోర్టు కు హాజరయ్యారు.

రెయ్యి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

గోవిందపురం గ్రామానికి చెందిన నిరుపేద మర్ల సవరయ్య గుండెకు గుండె వ్యాధి తో బాధపడుతూ ఇటీ వల వైద్యులు రెండు స్టంట్స్ వేశారు దీనితో ఆ కుటుంబం పూటగడవని పరిస్థితి ఏర్పడింది.ఈ విషయం తెలు సుకున్న రెయ్యి వసంత రెడ్డి కుటుంబ సభ్యులు సర్పంచ్ రామిరెడ్డి ఆకుటు ంబాన్ని ఆదుకోవ డానికి ముం దుకొ చ్చారు. ఈ మేరకు రూ 11వేలు బాధి త కుటుంబ సభ్యులకు బుధ వారం అందించారు. అలాగే అనారో గ్యం బారిన పడి ఇంటికే పరిమితం అయినా వల్లేవలస గ్రామానికి చెందిన కోటి అనే బాధితునికి రూ 5వేలుతో పాటు పది కిలోల బియ్యం అందించారు.ఈ ఆర్థిక సాయం అందించిన రెయ్యి వసంత రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

- నౌపడ ఎస్సై నారాయణస్వామి

సంతబొమ్మాళి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని నౌపడ ఎస్సై నారాయణస్వామి అన్నారు .మండలం లోని మర్రిపాడు లో బుధవారం సంకల్పం కార్యక్రమం లో భాగంగా గ్రామస్తులు కు సైబర్ నేరాలు, మారక ద్రవ్యాలు వినియోగం పట్ల అవగాహన కల్పించారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలని అంతేకాక సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఎక్కువ శాతం మొబైల్ ఫోన్ ద్వారానే సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.గ్రామస్తులు పోలీసులు పాల్గొన్నారు.

జయరామ్‌కు కర్మ వీర్ చక్ర అవార్డు

సంతబొమ్మాళి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

మండలంలో రుంకు హనుమంతుపురం గ్రామానికి చెందిన పోలాకి. జయరామ్ కర్మవీర చక్ర అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలల్లో లక్షాలది మంది విద్యార్థుల జీవితాల్లో జీవన ప్రమాణాలు అభివృద్ధి కోసం కృషి చేసినందుకు గాను కర్మ వీర చక్ర అవార్డు ఢిల్లీ లో నవంబర్ 26న హార్ట్ ఫర్ ఇండియా ఫౌండేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ ప్రిన్సెస్ ప్రాన్స్రోజి స్టూడిజా చేతులు మీదిగా ప్రాధానం చేశారు. దేశంలో సాంఘిక సేవలు చేసిన వారికి ఉన్నతమైన గుర్తింపుగా ఈ అవార్డు ప్రధానం చేస్తారు. యుఎన్ఓ (యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్) ఐకాంగో భాగస్వామ్యంగా ఢిల్లీ శివ్ నాదర్ స్కూల్ లో కర్మవీర్ అవార్డును జయరాం అందుకున్నారు. అలానే కర్మవీర చక్ర గ్లోబల్ యూత్ లీడర్స్ ఫెలోగా గుర్తింపు ఇచ్చారు.ప్రస్తుతం హైదరాబాద్ లో ఒక ప్రముఖ ఐటీ కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్ గా జయరాం చేస్తున్నారు.రానున్న కాలంలో ఐక్యరాజ్యసమితిలో భారతదేశం తరుపున పని చేయడానికి కృషి చేస్తున్నానని జయరాం తెలిపారు.

ధాన్యం సేకరణలో జాప్యం వద్దు

- జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలం కరగాం, చిక్కాల వలస రైతు సేవా కేంద్రంలో నిర్వహిస్తున్న ధాన్యం సేకరణ/ కొనుగోలు కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి ధాన్యం సేకరణ జాప్యం లేకుండా జరగాలని, వ్యవసాయ రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో రైతుల పండించే ధాన్యము కొనుగోలు చేయాలని, సాంకేతిక ఇబ్బందులను సాకుగా చూపిరైతులను ఇబ్బందులు పెట్టకూడదని,అధికారులకు సూచించారు. రాబోయే రెండు మూడు రోజుల్లో వర్షాలు పడవచ్చననే వాతావరణ శాఖ సూచనలు అనుసరించి రైతులు జాగ్రత్తగా పాటించాలని, పంటను తడవకుండా ఎత్తైన ప్రాంతాలలో కుప్పలు పెట్టుకోవాలని, నూర్చిడి చేసిన ధాన్యాన్ని తడవకుండా జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు తక్షణమే ఏర్పాటు చేయాలి

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్

ఆమదాలవలస, నవంబర్ 27, మేజర్‌న్యూస్

రైతులు వద్ద నుండి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని వైస్సార్సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. రైతులు చాలా వరకు పంటకోతలు పూర్తి చేసి ధాన్యం బస్తాలు పొలాల్లో పెట్టుకుని ఉన్నారని, కాని ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవటం రైతులను నిర్లక్ష్యానికి గురి చేయడం అన్నారు.గత సంవత్సరం వైయస్ జగన్ మొహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు శ్రీకాకుళం జిల్లాలో నవంబరు 2వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కాని ఈ ప్రభుత్వంలో నవంబరు నెల పూర్తి కావస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవటం శోచనీయమన్నారు.ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవటంతో రైతులు తక్కువ ధరలకే దళారులుకు అమ్ముకుంటున్నారని అన్నారు. తుఫాన్ ప్రభావం ఉండటంతో రైతులు ఆందోళనలో ఉన్నారని, వీటి వలన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. దళారుల వలన రైతులకు సకాలంలో డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుందని అన్నారు.వ్యవసాయ శాఖామంత్రి ఈ జిల్లాకు సంబంధించిన వ్యక్తి అయినప్పటికీ ధాన్యం కోనుగోలు ఇంకా ప్రారంభించకపోవటం చాలా బాధాకరమని, తక్షణమే తగు చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

ఆమదాలవలస రూరల్, నవంబర్ 27, మేజర్‌న్యూస్

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ అనురాధ తెలిపారు. ఆముదావలస పట్టణంలో గల ఎంపీడీవో కార్యాలయంలో, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బుధవారం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలపై గ్రామాల్లో ప్రచారాలు నిర్వహించాలని సూచించారు. బాల్యవివాహమనేది సాంఘిక దురాచారంగా భావించాలన్నారు. బాల్య వివాహాల వలన బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. బాల్యవివాహాలు చేయడంతో బాలలు కలలు కన్నా అవకాశాలను దూరం చేయడం జరుగుతుందన్నారు. అందుకే బాల్య వివాహాలు నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ తన వంతు ప్రయత్నం చేయాలని, బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మి, లీలారాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

ఆమదాలవలస రూరల్, నవంబర్ 27, మేజర్‌న్యూస్

ఆమదాలవలస మండలం దన్నానపేట గ్రామం సమీపంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నవంబర్ 29వ తేదీన నిర్వహించబడుతున్న జాబ్ మేళా పోస్టర్ ను ఎమ్మెల్యేకూన రవికుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న ఈ జాబ్ మేళాలో ఐదు బహుళ జాతి ప్రైవేట్ సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గం లో ఉన్న పదవ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థి దశ నుంచే మానవతా విలువలు పెంచుకోవాలి

సరుబుజ్జిలి, నవంబర్ 27, మేజర్‌న్యూస్

విద్యార్థి దశనుండే ప్రతి ఒక్కరూ మానవతా విలువలు పెంపొందించుకోవాలని సత్య సాయి జోనల్ కన్వీనర్ ఎం జనార్దనరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సరుబుజ్జిలి మండలం కొత్తకోట హై స్కూల్, గోనెపాడు స్కూల్, కాగితాపల్లి హై స్కూల్ విద్యార్థులకు సత్య సేవా సంస్థ తరపున మానవతా విలువలు పై అవగాహన కల్పించారు. చిన్నతనం నుండే మానవతా విలువలు తెలుసుకుంటే భవిష్యత్తు విలువ తెలుసుకొని మెసులుకోగలరని చెప్పారు. మానవతా విలువలు తెలుసుకోవడం ద్వారా తల్లిదండ్రులను పెద్దలను ఉపాధ్యాయులను ఎదుటివారిని గౌరవించడం తెలుస్తుందన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడిచేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. సత్యసాయి సేవా సంస్థ తరపున విద్యార్థులకు వ్యాచారచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ సేవలు ఇంచార్జ్ మునగవలస రవీంద్రబాబు ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసరావు, తవిటి నాయుడు, రాజశేఖర్,ఉపాధ్యాయులు సత్య సేవాసమిసభ్యులు మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని తరలిస్తుండగా పట్టుబడిన నిందితుడులి

- కేసు నమోదు చేసి 5 కేజీల 170 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్న ఇచ్ఛాపురం టౌన్ పోలీసులు

శ్రీకాకుళం, నవంబర్ 27, మేజర్‌న్యూస్

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విశాల్ యాదవ్ ప్రస్తుత నివాసం, మహరాష్ట్ర రాష్ట్రం,పల్గార్ జిల్లా,దొంగరపడ గ్రామానికి లొ వుంటూ, అచ్చట ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుకుంటూ, వ్యాపారంలో నష్టం రావడంతో, ఆక్కడ గంజాయి వ్యాపారం చేయడానికి నిర్ణయించుకొని, ఒరిస్సా రాష్ట్రం పుల్బాని ప్రాంతంలొ మిలన్ అను వాని వద్ద నుండి గంజాయి కొని,దానిని ముంబాయి తీసుకువెళ్లి, సబిత సింగ్కు అధికి లాభంకు అమ్మూతూ, ఈ దినం 5.170 కేజీలు గంజాయిని బరంపురం నుండి ఇచ్ఛాపురం వరకు తీసుకువచ్చి,ఇచ్ఛాపురం నుండి రైలు గంజాయిని తరలించడానికి ఇచ్ఛాపురం రైల్వే స్టేషనుకు వెల్తుండగా, ఇచ్ఛాపురం రైల్వే స్టేషను వద్ద పోలీసు వారికి పట్టుబడినారు.

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు : ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, నవంబర్ 27, మేజర్‌న్యూస్

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శ్రీకాకుళం 1, 2 డిపోలకు నూతనంగా 25 బస్సులు బుధవారం కూటమి ప్రభుత్వం అందించింది. ఈ బస్సులను ఎమ్మెల్యే శంకర్ ఆర్టీసీ డిపోలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాకు త్వరలో 42 కొత్త బస్సులు రానున్నాయని, తొలుత 25 బస్సులు వచ్చాయన్నారు. ఇందులో ఇంద్ర ఏసీ బస్సుతో పాటు ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు బస్సులు ఉన్నాయన్నారు. త్వరలో కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితబస్సు సౌకర్యం కల్పించనుందన్నారు. దీని కోసం మహిళలు ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా బస్సుల సంఖ్యను ప్రభుత్వం పెంచుతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కనీసం ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని, మరమ్మతులకు గురైన బస్సులతో సర్వీసులు నడిపి ప్రయాణికులకు అవస్థలకు గురిచేశారన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆర్టీసీను బలోపేతం చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. నూతన బస్సులను కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రవాణాశాఖామంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.

అధైర్య పడవద్దు అండగా ఉంటాను

- దివ్యాంగునికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, నవంబర్ 27, మేజర్‌న్యూస్

అధైర్య పడవద్దు అన్ని విధాలా అండగా ఉంటానని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. విశాఖ ఏ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీకాకుళం రూరల్ మండలం గొల్లపేట కు చెందిన ఓ దివ్యాంగుడు ఎమ్మెల్యేను కలుస

పబ్లిషింగ్ హౌస్ పుస్తక ప్రదర్శన



విశాఖ, నవంబర్ 27 (మేజర్ న్యూస్): పుస్తక ప్రదర్శన ద్వారా వివిధ రకాల పుస్తకాలను ప్రజలకు అందుబాటులోకి ఉంచుతున్న విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ కృషిని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అభినందించారు. టర్నర్ చౌట్రీలో జరుగుతున్న విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ పుస్తక ప్రదర్శనను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక కష్టనష్టాలకు ఉన్నా విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ప్రతి ఏటా పుస్తక ప్రదర్శనలను నిర్వహిస్తోందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పుస్తకాలు అందుబాటులో ఉంచుతోందని చెప్పారు. దీంతోపాటు ప్రతిరోజు సాయంత్రం సమయంలో సాహితీ కార్యక్రమాలను నిర్వహించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె. అచ్యుతరావు, అరసం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

దుంబ్రిగిడ, నవంబర్ 27 మేజర్ న్యూస్:- బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని సీడీపీవో నీలిమ అన్నారు. మండలంలోని కిల్లోగుడ ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాల్య వివాహాలకు విముక్త కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు మానవహారాన్ని చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతంలో ఆడ పిల్లలకు వయస్సు నిండకుండనే వివాహాలు చేస్తున్నారన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్నత చదువులకు స్వస్తి చెప్పి బాల్య వివాహాలను చేస్తుండడంతో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. పాఠశాల స్థాయిలో ఉన్నత చదువులకు ఆసరగా చేసుకుని, తల్లిదండ్రులకు అవగాహన పరచాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

దుంబ్రిగుడ, నవంబర్ 27 మేజర్ న్యూస్:- సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ శాఖ అధికారిని నీలవేణి చెప్పారు. మండలంలోని సొవ్వా పంచాయతీ దేముడువలసలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయల సాగు, వరి పంటల కోతలో మెలకువలపై గిరిజన రైతులకు అవగాహన పరిచారు. దేశియ నూతన పంటల సాగుతో మార్కెట్లో గిరాకీ ఉందన్నారు. బ్రకోలీ, క్యాబేజీ, క్యాప్సికమ్ పంటలపై దృష్టిసారించి అంతర పంటలుగా చేస్తే ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. సేంద్రియ ఎరువుల సాగుతో అధిక దిగుబడులు సాధించి ఆర్థిక పురోగతిని సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఉద్యానవన శాఖ అధికారిణి శిరిష, సిబ్బంది రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో విజయసాయిని కలిసిన

మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

పరవాడ నవంబర్ 27 మేజర్ న్యూస్: రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సీపీ కోఆర్డినేటర్ విజయ సాయిరెడ్డి ని ఢిల్లీలో కలిసిన పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్. ఈ కల యుకలో జిల్లాలో పార్టీనీ పూర్వ వైభవం దిశగా చేయపట్టవలసిన పార్టీ కార్యక్రమాలు,బలోపేతం తదితర రాజకీయ అంశాలుపై సుధీర్ఘంగా చర్చించామని ఆదీప్ రాజ్ తెలిపారు.

వైభవంగా శివ పార్వతుల

కళ్యాణం అన్న సమారాధన

గాజువాక, నవంబర్ 27 మేజర్ న్యూస్:- పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, పులిరమణారెడ్డి, తిప్పల నితీష్ రెడ్డి శివపార్వతుల దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 5000 మందికి అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరామ్ మూర్తి, సాంబ, కోశాధికారి కమిటీ మెంబర్లు కె.అప్పలరాజు, ద్వారపూడి గురునాథ్, ఎం. శ్రీను, పూడి హరీష్, మహేష్, మణి, కిషోర్, సురేష్, సతీష్, స్వామి,ప్రసాద్, కృష్ణ,ఎం.రాము, కే.శ్రీను, ఎం రమణ, సూరిబాబు, చంటి, ప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ ప్రాంతంలో డ్రంక్ అండ్ డ్రైవ్

ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్

ఆరిలోవ, నవంబర్ 27 మేజర్ న్యూస్:-జీవీఎంసీ, 12వ వార్డు చినగదిలి షిరిడి సాయిబాబా ఆలయ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి 9 గంటల సమయంలో నిర్వహించారు. మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడిన వ్యక్తులను కోర్టుకు హాజరుకావాలని అన్నారు. ఎస్సై తో పాటు ట్రాఫిక్ కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

కొత్తూరు పంచాయతీలో ఆర్ఎంపీ అధికారులతో

రోడ్లను పరిశీలించిన శాసనసభ్యులు, కొణతాల రామకృష్ణ

అనకాపల్లి ప్రతినిధి నవంబర్ 27 మైసూర్ న్యూస్: కొత్తూరు ఏ ఎం ఏ ఎల్ కాలేజ్ బ్రిడ్జి నుంచి శారదనగర్ వరుకు 80 లక్షలతో గుంతలు పడిన రోడ్లను బీటి రోడ్డు వేయడానికి మరియు బ్రిడ్జ్ ఎంట్రెన్స్ లో పెద్ద వాహనాలు తిరగడానికి అనుకూలంగా సిసి రోడ్డు వేయాలని అలాగే అక్కడ 10 అడుగులు రోడ్డు విస్తరణ చేయాలని దానితో పాటుగా శారదనగర్ ఎడమ మెయిన్ కాలువను వేయాలని ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారులతో చర్చించారు.గత ప్రభుత్వం రోడ్లకు నిధులు కేటాయించకపోవడం వలన సరి అయిన మెయింటినెన్స్ చేయలేకపోవడం వలన రాష్ట్రంలో రహదారులన్నీ గోతులమై ఉన్నాయిఅనీ అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో సిసి రోడ్లు, ఆర్ బి రోడ్లకు రాష్ట్ర ప్రభుత్వం4500 కోట్లు నిధులు కేటాయించిదని తక్షణ ఠాగూర్ పరిశ్రమలో హెచ్సీఎల్ వాయువులు లీకైన సమయంలో విధినిర్వాహణలో ఉన్న ఉద్యోగులు కార్మికుల ఆరోగ్య పరిస్థితులపై కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు. అనకాపల్లి జిల్లా పరవాడలోని టాగోర్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్లో జరిగిన ప్రమాద ఘటన పై ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కర్మాగారం లో పనిచేస్తున్న 236 మంది కార్మికుల ఆరోగ్య పరిస్థితిపై కార్మికులకు ఫోన్ చేసి సమాచారం తీసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి తక్షణమే వైద్య సదుపాయం అందించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఠాగూర్ పరిశ్రమ ప్రమాద బాధితులను పరామర్శించిన గండి బాబ్జి

పరవాడ నవంబర్ 27 మేజర్ న్యూస్ :ఠాగూర్ పరిశ్రమ ప్రమాదం లో విష వాయువులు పీల్చి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు ,పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ గ్రోవరి ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడి వైద్యులను రోగుల ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలో ప్రమాదం జరగడం దురదృష్టకర సంఘటనని ఈ ప్రమాదంలో హెచ్ సి ఎల్ వాయువులు పీ ల్చడంతో ఉద్యోగులు కార్మికుల ఆరోగ్యాలకు ముప్పు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఠాగూర్ పరిశ్రమలో ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్యం పై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటున్నారని ఈ విషయంపై ముఖ్యమంత్రి స్వయంగా అధికారులతో మాట్లాడుతున్నారని తెలిపారు.

ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర కళాశాల వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ముగింపు

భీమునిపట్నం, నవంబర్ 27 మేజర్ న్యూస్ :వాలీబాల్ టోర్నమెంట్లు మేజర్ న్యూస్ : స్థానిక ఎస్. వి. ఎల్. ఎన్. ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంత కళాశాల పోటీలు బుధవారం ముగిసాయి.ఈ పోటీలలో మహిళా విభాగం నుండి మొదటి బహుమతిని విశాఖ ఉమెన్స్ కాలేజ్ వారు గెలుచుకున్నారు. ద్వితీయ స్థానంలో ఏయూ ఆర్ట్స్ ఎండ్ కామర్స్ జట్టు నిలిచింది. తృతీయ స్థానం ఏ ఎం ఏ ఎల్ డిగ్రీ కళాశాల అనకాపల్లి జట్టు దక్కించుకుంది. పురుషుల విభాగంలో మొదటి బహుమతిని ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్స్ ఎండ్ కామర్సకాలేజ్ జట్టు గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎలమంచిలి జట్టు వాళ్ళు గెలు చుకున్నారు. తృతీయ బహుమతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు జట్టు గెలుచుకుంది. బహుమతులను ప్రొఫెసర్ ఎన్ విజయ మోహన్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆంధ్ర యూనివర్సిటీ గారు,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. విష్ణుమూర్తి, బోరా శ్రీనివాసరెడ్డి పూర్వ విద్యార్థి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరిగింది.

తుఫాన్ కారణంగా రైతులు అప్రమత్తంగాఉండాలి

వ్యవసాయ సంచాలకుడు బి. విజయ ప్రసాద్

భీమునిపట్నం, నవంబర్ 27, మేజర్ న్యూస్ : తుఫాను అప్రమత్తత చర్యల్లో భాగంగా వరి కోత పూర్తయిన మజ్జివలస, తాటితూరు గ్రామాల వరి పొలాలను భీమిలి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి . విజయ్ ప్రసాద్, భీమిలి మండల వ్యవసాయ అధికారిని బి . శివ కోమలి సందర్శించి వరి పంటను కోసిన తరువాత ,పన్నులు పొలం లో వదిలేయకున్నా వాటిని కుప్పలు గా వెంటనే పెట్టుకోవాలి అని తెలియజేయడం జరిగింది. అలాగే సీఎం ,జాయింట్ కలెక్టర్ ఇన్స్ట్రక్షన్స్ ప్రకారం వరి కోతలు అయి నూర్పు అయిపోయిన ధాన్యాన్ని నిల్వ చేసుకునే మార్గం లేనివారు. ఈ తుఫాన్ కి ఏదైనా ఇబ్బంది పడుతుంది అనుకున్న దాన్యం రైతుల దగ్గర ఉన్నట్లయితే అది వెంటనే మీ దగ్గరలో ఉన్న రైస్ మిల్ కి మీ రైతు సేవ కేంద్రం సిబ్బంది అనుసంధానం తో మీ డీటెయిల్స్ తో పాటు హ్యాండ్ ఓవర్ చేసి రసీదు తీసుకోండి. కనుక వరి కోతలు పూర్తయి దాన్యం రెడీగా ఉన్నా రైతులందరూ కూడా ఈ అవకాశం వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది.

పామాయిల్ పండ్ల గుత్తులుకు

ఆశాజనకమైన ధర

ఉద్యానవన శాఖ అధికారిణి భానుపుష్ప

రావికమతం నవంబర్ 27 మేజర్ న్యూస్: ప్రస్తుతం పామాయిల్ పండ్ల గుత్తులకు టన్నుకు ధర ఆశా జనకంగా ఉన్నందున రైతులు పామాయిల్ సాగుపై దృష్టి సారించాలని ఉద్యానవన శాఖ అధికారిణి భాను పుష్ప తెలిపారు. మండలంలో మట్టవానిపాలెం మరుపాక గ్రామాలలో సాగవుతున్న బుధవారం ఆమె పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పామాయిల్ పెంపకానికి ప్రభుత్వం వివిధ రకాల రాయితీలు అందిస్తుందన్నారు. పామ్ ఆయిల్ మొక్కలు వంద శాతం రాయతి పై ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలిపారు. అంతర్ పంటలుగా కోకో, అరటి కూరగాయలు సాగు వలన కూడా అధిక ఆదాయం పొందవచ్చునని ఆమె తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాలలో కాపు కొచ్చే పామాయిల్

పండ్ల చిన్నచిన్న గుత్తులను తొలగించని యెడల మొక్కలు ఆరోగ్యవంతంగా పెరిగి అధిక కాపుకు ఆస్కారం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది మూడు వందల ఎకరాలలో పామాయిల్ సాగు విస్తరించాలని లక్ష్యంగా తీసుకున్నామని ఆమె తెలిపారు.

గుండాల జంక్షన్లో ' బెల్టు ' తీసిన పట్టణ పోలీసులు

30 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం

అనకాపల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని అక్రమ మద్యం అమ్మకాలు, బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. పట్టణ శివారులోని గుండాల జంక్షన్ వద్ద అక్రమ మద్యం అమ్ముతున్నారన్న సమాచారం మేరకు పాన్ షాపుపై దాడి చేసామన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసి, 30 మద్యం బాటిళు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బాల్య వివాహాలు వలన భవిష్యత్తు నాశనం

పాచిపెంట, నవంబర్ 27, మేజర్ న్యూస్: బాల్య వివాహాలు చేయడం వలన బాలికల భవిష్యత్తును నాశనం చేయడం జరుగుతుందని పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం బాల్య వివాహాలు వలన కలిగే నష్టాలపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాల్య వివాహ విముక్తి భారత్ అను కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2030 వ సంవత్సరానికి రహిత బాల్య వివాహాల రహిత భారత దేశంగా చేయడం అనేదే ముఖ్య ఉద్దేశంగా పేర్కొనడం జరిగిందని తెలిపారు.

అనకాపల్లి జిల్లా జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో జరిగిన ప్రమాదంపై స్పందించిన

అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్

అనకాపల్లి ప్రతినిధి నవంబర్ 27 మేజర్ న్యూస్: పరవాడ ఠాగూర్ ఫార్మా కంపెనీలో విషవాయువు లీక్ అయిన ఘటనపై యాజమాన్యం మీద ఆగ్రహం వ్యక్తం చేసిన అనకాపల్లి ఎం.పీ. సీఎం రమేష్. గతంలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు ఆదేశాలిచ్చినా కంపెనీల నిర్లక్ష్యవైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం.పార్లమెంట్ నుండి నేరుగా జిల్లా ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం ప్రమాదానికి కారణమైన వారిపై, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై దర్యాప్తు నిర్వహిస్తాం అని తెలియజేసిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ .ఘటనపై ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నాను.

గాజువాక పవన్ సాయి హాస్పిటల్ పరామర్శించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీలు

పరవాడ నవంబర్ 27 మేజర్ న్యూస్ : ఠాగూర్ పరిశ్రమలో హెచ్సీఎల్ వాయువులు పీల్చి అస్వస్థతకు గురై గాజువాకలో గల పవన్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్ పి తుహిన్ లు పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స గూర్చి డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కరించండి

అధికారులతో ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి నవంబర్ 27 మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలని అనకాపల్లి శాసనసభ్యులు

కొణతాల రామకృష్ణ అన్నారు .బుధవారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయం లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కొరకు అధికారులతో మాట్లాడిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ . ఈ సందర్భంగా తమ సమస్యలను సానుకూలంగా వెళ్లి పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడిన కొణతాల ను పలువురు అభినందించారు.

ఎమ్. ఇ. జి ద్విచక్ర వాహన ర్యాలీ లో పాల్గొన్న అల్లూరి ఉత్తరాంధ్ర 144 సైనిక క్యు.ఆర్.టి

తగరపువలస, నవంబర్ 27, మేజర్ న్యూస్ : మద్రాసు సాపర్స్ వారు కార్గిల్ విజయ్ దివాస్ వార్షికోత్సవం ముగించుకొని సౌత్ ఇండియా పర్యటనలో భాగంగా మన విశాఖ చీఫ్ ఇంజనీర్ ఆఫీస (నేవీ) వద్ద మన రిటైర్డ్ మేజర్ పి.వి రావు అధ్యక్షతన బైక్ ర్యాలీ ప్రారంభించి ఎ.యు, బీచ్ రోడ్ మీదుగా కలెక్టర్ ఆఫీసు చేరుకొన్న అనంతరం మన జిల్లా కలెక్టర్ హరి ఇంద్ర ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారనీ.. అచ్చట నుంచి మర్రిపాలెం విశ్వకర్మ ఆడిటోరియం వరకు వెళ్లిన అనంతరం వివిధ సెంట్రర్లు యొక్క సైనికులు ప్రాబ్లమ్స్ టేక్ ఓవర్ చేసుకోవటం జరిగినదనీ,. సైనిక ఫెడరేషన్ ప్రతినిధులు ఐన ప్రెసిడెంట్ వెంకట రెడ్డి, జనరల్ సెక్రటరీ వెంకటరెడ్డి, హోనరరీ కెప్టెన్ ఎన్ ఎల్ నారాయణ వగైరాలకు ఉత్తమ కంపటెసన్ కార్డులు ఇవ్వటం జరిగిందని,. ఇక మద్దిలపాలెం యూనియన్ అధ్యక్షులు సుబేదారు మేజర్ అచ్చి గురునాధ రెడ్డి గారు (వయసు- 80 సం,,లు) ఆశీర్వాదంలతో ఉత్తరాంధ్ర అధ్యక్ష కార్యదర్శు లుకు సన్మాన ప్రక్రియ జరిపారనీ.. ఈ సందర్భంగా మద్దిలపాలెం 2 అసోసియేషన్లని ఒకటిగా చేస్తామని అధ్యక్ష కార్యదర్శులుకు విన్నవించుట జరిగినదనీ,. ఈ కార్యక్రమంలో వైస్. ప్రెసిడెంట్ అగ్గాల హనుమంతరావు గారు, వైస్ చైర్మన్ ఆర్ శ్రీనివాస రావు గారు, 16మంది ఫెడరేషన్ కార్యవర్గం, 5మంది హోనరరీ ఆఫీసర్స్, సుమారు 100 మంది వీర సైనికులు పాల్గొన్నారనీ చిల్ల వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

నేడు సౌర శక్తి వినియోగాన్ని ప్రోత్సహించేఅవగాహన కార్యక్రమం

అనందపురం నవంబర్ 27 మేజర్ న్యూస్: నేడు సౌర శక్తి వినియోగాన్ని ప్రోత్సహించేఅవగాహన కార్యక్రమం హాజరు కానున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనంద పురం మండలం ఎంపీడీవో మీటింగ్ హలు నందు పీఎం సూర్య గృహ యోజన సౌర శక్తి వినియోగాన్ని ప్రోత్సహించే అవగాహన కార్యక్రమానికి భీమిలి శాసన సభ్యులైన గంటా శ్రీనివాసరావు జిల్లా మెజిస్ట్రేట్ హరేంద్ర ప్రసాద్ మూడు మండల అధికారులు ప్రజాప్రతినిధులు బ్యాంక్ అధికారులు పాల్గొననున్నారు కావున గృహ విద్యుత్ వినియోగదారులు హాజరు కావలసిందిగా ఎంపీడీవో జానకి తెలిపారు